**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :152 | బుధవారం, జనవరి 01, 2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




# జలహారతికి ప్రపంచ బ్యాంకు దన్ను

## ఆ బ్యాంకు మిగులు నిధులపై చంద్రబాబు దృష్టి!

**వివిధ ప్రాజెక్టులకు ఖర్చు చేయగా మిగిలే మొత్తాన్ని తీసుకునే యోచన**

**ఇప్పటికే ప్రధాని మోదీ,కేంద్ర ఆర్థిక మంత్రితో సీఎం చర్చలు**

**ప్రస్తుతం 51,364 కోట్ల మిగులు**

**ఇందులో 40 వేల కోట్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత!**

**మిగతా 40 వేల కోట్లు కాంట్రాక్టు సంస్థల నుంచి సమీకరణ**

ప్రతిష్మాత్మక ప్రాజెక్టు 'తెలుగుతల్లికి జలహారతి'. దీనిపై సీఎం చంద్రబాబు సోమవారం మీడియా సమావేశంలో సవివర ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుకు రూ. 80,112 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఇతర రాష్ట్రాలతో లింకు పెట్టుకోకుండా.. నదుల అనుసంధానం కింద కాకుండా.. రాష్ట్ర అంతర్గత అనుసంధానం ప్రాజెక్టుగా దీనిని ఆయన ప్రతిపాదిస్తున్నారు. నదుల అనుసంధానం అంటే పొరుగు రాష్ట్రాల అనుమతులు కూడా కావాలి. అంతర్గత అనుసంధానానికి ఆ అవసరం లేదు. అందుబాటులో ఉన్న మిగులు జలాలను కరువు సీమకు మళ్లించడంవరకే ఇది పరిమితం. దీనిపై ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆయన చర్చించారు. ప్రాజెక్టు డాక్యుమెంటును తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి కూడా పంపించారు. ప్రాజెక్టు సమగ్ర నివేదిక (డీపీఆర్)ను త్వరలో పంపనున్నారు. ఇంకోవైపు.. నిధుల సాధనపై కూడా ఇప్పటి నుంచే దృష్టి పెట్టారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న ప్రపంచ బ్యాంకు మిగులు నిధులను ఈ ప్రాజెక్టుకు సాధించడానికి ఆయన పూనుకున్నారు. వివిధ ప్రాజెక్టుల కోసం కేంద్రం ప్రపంచ బ్యాంకు నుంచి సమీకరించిన నిధుల్లో ఖర్చు కాకుండా మిగిలిపోయిన మొత్తం సుమారు ఆరు బిలియన్ డాలర్లు ఉన్నట్లు అంచనా. రూపాయల్లో ఈ మొత్తం 51,364 కోట్ల వరకూ ఉంటుంది. ఏదైనా ప్రాజెక్టు కోసం సేకరించిన రుణంలో ఖర్చుకాకుండా మిగిలే నిధులను మరో ప్రాజెక్టుకు వినియోగించుకోవడానికి ప్రపంచ బ్యాంకు నిబంధనలు అనుమతిస్తున్నాయి. ఈ పద్దు కింద ఉన్న నిధులను గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కోసం సాధించే యోచనలో చంద్రబాబు ఉన్నారు. ఆయన ఇప్పటికే దీనిపై ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రితో సంప్రదింపులు జరిపారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర స్వరూపం ఎలా మారుస్తుందో.. రాష్ట్రానికి ఎంత ఉపయోగకరమో వారికి వివరించారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ. 40 వేల కోట్ల వరకూ కేటాయించడానికి కేంద్రం సుముఖంగా ఉంది. ప్రపంచ బ్యాంకు మిగులు

(మిగతా 2వ పేజీలో)




*మా పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.. ఈ కొత్త సంవత్సరం మీకు ఆనందమయంగా ఉండాలని కోరుకుంటూ..*

జనసముద్రం న్యూస్
పత్రికా ఎడిటర్
**వేణుగోపాల్‌రెడ్డి**

## అలా అయితే పోలవరం క్లియరెన్స్ చెల్లుబాటు కాదు

**ప్రాజెక్టుల టీఏసీకి పిలవలేదన్న ఏపీ అభ్యంతరాలకు తెలంగాణ కౌంటర్**

**పోలవరం తరహాలోనే తమ ప్రాజెక్టులపై సీడబ్ల్యూసీ వ్యవహరిస్తోందని బదులు**

**సీతారామ ఎత్తిపోతల-సీతమ్మసాగర్ ప్రాజెక్టుతో ఏపీకి ఇబ్బందుల్లేవు**

**వరద జలాల ప్రాజెక్టులకు నీటి హక్కుల కోసమే ఏపీ అభ్యంతరాలుఏపీ అభ్యంతరాలకు కౌంటర్ ఇస్తూ గోదావరి బోర్డుకు ఈఎన్‌సీ లేఖ**





## 15 రోజుల్లో ఇరిగేషన్ ఇంజనీర్లకు ప్రమోషన్లు

**నీటిపారుదల శాఖలో మరో 1,300 ఉద్యోగాల భర్తీ**

**ఇంజనీర్లు కచ్చితంగా పని ప్రదేశాల్లోనే నివసించాలి**

**నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**ఇరిగేషన్‌ను బీఆర్ఎస్ సర్కారు అస్తవ్యస్తం చేసిందని ఆగ్రహం**

**ఆర్ఆర్ఆర్‌ను గాడిలోకి తెచ్చింది నేనే: మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్: నీటిపారుదల శాఖలోని అన్ని స్థాయిల ఇంజనీర్లకు 15 రోజుల్లోగా పదోన్నతులు, బదిలీలు చేపడుతామని ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇంజనీర్లు పనిచేసే ప్రాంతంలోనే నివాసం ఉండాలని స్పష్టంచేశారు. బాధ్యతలను విస్మరిస్తే

(మిగతా 2వ పేజీలో)

## 6 వేలు కాదు.. 10 వేలు



**కిసాన్ నిధి కింద ఏటా ఇస్తున్న మొత్తం పెంపు**

**వచ్చే బడ్జెట్‌లో వెల్లడించకముందే ప్రధాని ప్రకటన**

**ఏడాదికి ఇస్తున్న రూ.6 వేలను పెంచిన కేంద్రం**

న్యూఢిల్లీ, డిసెంబరు 31: దేశవ్యాప్తంగా రైతులు, పేదలకు ప్రధాని మోదీ నూతన సంవత్సర కానుకలు ప్రకటించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని పెంచుతున్నట్లు తెలిపారు. అలాగే దేశంలో పేదల కోసం మరో 2 కోట్ల ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సర్వే చేయాలని నిర్ణయించారు. 2019 నుంచి మోదీ సర్కారు ఏటా రైతులకు రూ.6 వేలు పెట్టుబడి సాయం అందిస్తోంది. రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో అన్నదాతల ఖాతాల్లో సొమ్మును జమ చేస్తున్నారు. ఈ మొత్తాన్ని ఇప్పుడు రూ.10 వేలకు పెంచుతున్నట్లు మోదీ 'ఎక్స్'లో తెలిపారు. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు వారి ఖాతాల్లో నేరుగా రూ.10 వేలు జమ చేయనున్నట్లు ప్రకటించారు. కిసాన్ నిధిని పెంచేందుకు కేంద్రం కసరత్తు చేస్తోందని.. ఆర్థిక మంత్రి నిర్మల త్వరలో ప్రవేశపెట్టే 2025-26 బడ్జెట్‌లో ప్రకటన చేసే అవకాశాలున్నాయని అధికార వర్గాలు ఇదివరకే పేర్కొన్నాయి. అయితే దానికి ముందే ఆ మొత్తాన్ని రూ.10 వేలకు పెంచుతున్నట్లు మంగళవారం ప్రధాని స్వయంగా వెల్లడించడం గమనార్హం. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఆరేళ్లుగా అమలు చేస్తున్న ఈ పథకానికి దేశవ్యాప్తంగా విశేష ఆదరణ ఉంది. రైతులకు పంట సాయం కింద బాగా ఉపయోగపడుతోంది. ఇప్పటి వరకు కేంద్రం 18 వాయిదాలు చెల్లించింది. కొత్త ఏడాది ఫిబ్రవరిలో 19వ వాయిదా జమ కోసం రైతులు ఎదురుచూస్తున్న తరుణంలో ప్రధాని ప్రకటన వారిలో ఆనందోత్సాహాలు రేపింది.

### మరో 2 కోట్ల ఇళ్ల నిర్మాణంపై సర్వే

దేశంలో పేదల కోసం మరో 2 కోట్ల ఇళ్లను నిర్మించే విషయంపై సర్వే జరిపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిచింది. ప్రధాని మోదీ తరఫున నూతన సంవత్సర కానుకగా ఈ నిర్ణయం తీసుకుంది. 2025 మార్చి 31లోపు ఈ సర్వేను పూర్తి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రాధాన్య ప్రాతిపదికన ఈ సర్వేను మూడు నెలల్లో పూర్తి చేయాలంటూ డిసెంబరు 27న కేంద్రం అన్ని రాష్ట్రాలకూ లేఖ రాసింది. 'ఆవాస్ 2024' పేరిట రూపొందించిన యాప్‌లో ప్రజలు స్వయంగా సర్వేలో పాల్గొనేందుకు కేంద్రం అవకాశం కల్పించింది. గత సెప్టెంబరులోప్రధాని మోదీ ఈ యాప్‌ను ప్రారంభించారు. ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ ద్వారా ప్రజలు సర్వేలో పాల్గొనే అవకాశం కల్పించారు. కాగా పేదలకు మరో 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని బీజేపీ 2024 ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అయితే రాబోయే నాలుగేళ్లలో అదనంగా 2 కోట్ల ఇళ్లు నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్లు గ్రామీణాభివృద్ధి శాఖ మంగళవారం విడుదల చేసిన వార్షిక నివేదికలో పేర్కొంది. మొత్తం 3.33 కోట్ల ఇళ్లను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేటాయించగా, అందులో 3.22 కోట్ల ఇళ్లు మంజూరయ్యాయని.. 2.68 కోట్ల ఇళ్లు నిర్మించారని తెలిపింది. పీఎంఏవై గ్రామీణ లబ్ధిదారులను గుర్తించేందుకు కృత్రిమ మేధ(ఏఐ)



## తీర్పు ఇచ్చేదాకా అరెస్టు వద్దు

**హైకోర్టు ఆదేశం.. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు**

**హెచ్ఎండీఏ నిధులను రేస్‌లకు వినియోగించవచ్చా?**

**దర్యాప్తు ఏ దశలో ఉంది? ఇప్పటివరకు ఏం చేశారు?**

**ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీకి ధర్మాసనం ప్రశ్నలు**

**ఆర్థికశాఖ అనుమతి.. క్యాబినెట్ ఆమోదం లేదు**

**ఒప్పందానికి ముందు చెల్లింపులు ఎలా చేస్తారు?**

**గంపగుత్తగా నిబంధనలు ఉల్లంఘన: ఏసీబీ, ప్రభుత్వం**

**ఉల్లంఘనే నేరం జరిగినట్లు కాదు: కేటీఆర్ న్యాయవాదులు**

హైదరాబాద్, డిసెంబరు 31 : ఫార్ములా ఈ-రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌లో తీర్పు వెలువరించే వరకు ఆయనను అరెస్ట్ చేయరాదని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది. ఏసీబీ దర్యాప్తును మాత్రం యథావిధిగా చేసుకోవచ్చని తెలిపింది. అయితే విచారణలో భాగంగా ఇటు కేటీఆర్‌కు, అటు ఏసీబీకి ధర్మాసనం

(మిగతా 2వ పేజీలో)

# భక్తులు ఇబ్బందులకు స్పందించిన ఇంజనీరింగ్ విభాగం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ డిసెంబర్ 31 : ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వీధి శునకాలు తిరుగుతున్నాయని భక్తులు మరియు గ్రామస్తులు ప్రశ్నించారు, పాదుకా మండపం మెట్ల మార్గంలో భక్తులు మెట్లు పైకి ఎక్కుతూ ఉంటారు, పాదాలు దగ్గర నుండి భక్తులు నుదుటున కుం క మ ధరించి స్వామి వారి దర్శనానికి వస్తూ ఉంటారు, ధనుర్మాసం నెల రోజులు మెట్లు మార్గం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు గ్రామోత్సవం జరుగుతున్నది, తూర్పు వీధులకు వస్తూ ఉంటారు, పైగా స్వామివారికి మెట్ల మార్గంలో భక్తులు మెట్లపై మోకాళ్ళతో నడుస్తూ ఉంటారు. ఈ వచ్చే భక్తులకు ఆలయం అధికారులు వీధికుక్కలతో స్వాగతం పలుకుతున్నారు, జనసముద్రం పత్రికలో ఒక కథనంలో వచ్చింది , దీనికి ఆలయం ఈవో త్రినాధ రావు స్పందించారు, ఆలయం ఇంజనీరింగ్ విభాగం వారికి ఆదేశాలు అందించారు , ఇంజనీరింగ్ విభాగం సుమారుగా 110 వీధిశు నకాలు ఆ మూగ జీవులను ఎటువంటి దాడి చేయకుండా సురక్షితంగా అటవీ ప్రాంతాలకు తరలించారు, దీనికి గ్రామస్తులు మరియు భక్తులు హర్షం వ్యక్తం చేసారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంతరాలు రాకుండా చూస్తామని చెప్పటం జరిగింది, అదేవిదంగా అన్ని సదుపాయాలు చూస్తామని తెలియపరిచారు.


అడవి ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం


ఆలయంలో నుంచి బయటికి తీసుకు వెళ్తున్న దృశ్యం

# అలా అయితే పోలవరం క్లియరెన్స్ చెల్లుబాటు కాదు

**పోలవరంపై టీఏసీకి మహారాష్ట్ర ఒడిసా, ఛత్తీస్‌గఢ్‌లను పిలవలేదు**

**ప్రాజెక్టుల టీఏసీకి పిలవలేదన్న ఏపీ అభ్యంతరాలకు తెలంగాణ కౌంటర్**


**పోలవరం తరహాలోనే తమ ప్రాజెక్టులపై సీడబ్ల్యూసీ వ్యవహరిస్తోందని బదులు**

**సీతారామ ఎత్తిపోతల-సీతమ్మసాగర్ ప్రాజెక్టుతో ఏపీకి ఇబ్బందుల్లేవు**

**గోదావరి జలాల పంపిణీకి ట్రైబ్యునల్ వాదన అర్థరహితం**

**వరద జలాల ప్రాజెక్టులకు నీటి హక్కుల కోసమే ఏపీ అభ్యంతరాలు**

**ఏపీ అభ్యంతరాలకు కౌంటర్ ఇస్తూ గోదావరి బోర్డుకు ఈఎన్‌సీ లేఖ**



హైదరాబాద్, డిసెంబరు 31 : 'తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు సాంకేతిక అనుమతినిచ్చే విషయంలో జరిగిన సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ)కి దిగువ పరీవాహక రాష్ట్రమైన తమను పిలవలేదనే ఏపీ వాదన అర్థరహితం. కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) అంతర్గతంగా తీసుకునే నిర్ణయాలకు తాము కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని ఏపీ వాదించడం పూర్తిగా తప్పు. అట్లయితే ఎగువ పరీవాహకంలోని మహారాష్ట్ర, ఛత్తీసగడ్, ఒడిసాలను ఆహ్వానించకుండానే 2009లో టీఏసీ నిర్వహించి పోలవరం ప్రాజెక్టుకి ఇచ్చిన అనుమతులు కూడా చెల్లుబాటు కావు' అని తెలంగాణ రాష్ట్రం స్పష్టం చేసింది. సీతారామ ఎత్తిపోతల పథకం-సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీలోని టీఏసీ క్లియరెన్స్‌కి సిఫారసు చేస్తూ గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశంలో చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బోర్డుకు ఇటీవల ఏపీ లేఖ రాసింది. డీపీఆర్‌ల పరిశీలనకు 1996 మార్గదర్శకాలను అనుసరించామని సీడబ్ల్యూసీ అంటోందని, ఆ మార్గదర్శకాలేమిటో చెప్పాలని కోరితే ఇవ్వడం లేదని, ప్రస్తుతం 2017 మార్గదర్శకాలు అమల్లో ఉండగా, 1996 మార్గదర్శకాలతో తెలంగాణ ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వడమేమిటి?' అని ఆ లేఖలో ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏపీ అభ్యంతరాలను తోసిపుచ్చుతూ తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ గుమ్మడి అనిల్‌కుమార్ సోమవారం గోదావరి బోర్డుకు లేఖ రాశారు. సీడబ్ల్యూసీ పోలవరం ప్రాజెక్టుకు 2009, 2011లో క్లియరెన్స్‌లను తమ 1996 మార్గదర్శకాల ప్రకారమే ఇచ్చిందని, వాటి ప్రకారమే తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో నడుస్తోంది' అని లేఖలో తెలంగాణ బదులిచ్చింది. న్యాయస్థానానికి వెళ్లక తప్పని పరిస్థితి కల్పించారని లేఖలో ఏపీ హెచ్చరించగా, తప్పుడు ఉద్దేశాలతో ఏపీ కేసులేసినా నిలబడవని తెలంగాణ కౌంటర్ ఇచ్చింది. సీతారామ ఎత్తిపోతల పథకం-సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టుపై తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ హక్కులకు ఎలాంటి నష్టం ఉండదని సీడబ్ల్యూసీ చెప్పడం సరికాదని ఏపీ తప్పుబట్టింది. అయితే ఈ అభ్యంతరాలన్నింటికీ సీడబ్ల్యూసీతో పాటు టీఏసీలు పరిగణనలోకి తీసుకుని ఏపీ హక్కులకు ఎలాంటి ఇబ్బంది భంగం కలుగదని తేల్చాయని తెలంగాణ వివరించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టు ద్వారా నీటి వినియోగంపై గోదావరి ట్రైబ్యునల్ విధించిన ఆంక్షలను పరిగణనలోకి తీసుకోకుండానే సీతారామ ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ క్లియరెన్స్ ఇచ్చిందని, ఇది ట్రైబ్యునల్ తీర్పు ఉల్లంఘన కిందికి వస్తుందని ఏపీ ఆరోపించింది. 35 టీఎంసీలతో దేవాదుల, 195 టీఎంసీలతో కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టడంతో ఆ 85 టీఎంసీలను తెలంగాణ వాడుకున్నట్లేనని, దాంతో సీతారామ ప్రాజెక్టుకు నీటి లభ్యత లేదనే విషయాన్ని ఏపీ స్పష్టం చేసింది. ట్రైబ్యునల్ ఆంక్షలు కేవలం ఇచ్చంపల్లి ప్రాజెక్టుకే పరిమితమని, ఆ ప్రాజెక్టును చేపట్టలేదని తెలంగాణ బదులిచ్చింది. ట్రైబ్యునల్ మార్గదర్శకాలకు లోబడే దేవాదుల, కాళేశ్వరంతో పాటు పోలవరం ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ అనుమతిలిచ్చిందని తెలిపింది. సీడబ్ల్యూసీ ట్రైబ్యునల్ లాగా నీటికేటాయింపులు జరపడం లేదని, కేవలం ప్రాజెక్టులకు అనుమతులిస్తోందని గుర్తు చేసింది. కాగా అంతర్రాష్ట్ర జలవివాదాల చట్టం-1956లోని సెక్షన్-3 కింద ఏపీ, తెలంగాణ మధ్య గోదావరి జలాల పంపకాలకు ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని ఏపీ కోరగా, ఏమాత్రం అవసరం లేదని తెలంగాణ స్పష్టం చేసింది.

# 15 రోజుల్లో ఇరిగేషన్ ఇంజనీర్లకు ప్రమోషన్లు



కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులపై మంగళవారం జలసౌధలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి ఫిర్యాదు ఆధారంగా మిర్యాలగూడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను మంత్రి సస్పెండ్ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇరిగేషన్ శాఖను గాడిలో పెట్టేందుకు 700 మందికి పైగా ఏఈఈలను నియమించామని, అందులో దాదాపు 100 మంది ఐఐటీ, ఎన్ఐటీల గ్రాడ్యుయేట్లు ఉన్నారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాల్వలపై పర్యవేక్షణకు 1,800 మంది లష్కర్లను నియమిస్తున్నామని చెప్పారు. నీటిపారుదల శాఖలో మరో 1,300 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని టీజీపీఎస్సీకి లేఖ రాసినట్లు వెల్లడించారు. ఉమ్మడి ఏపీకి ఉన్న 811 టీఎంసీల కృష్ణా జలాల వాటా నుంచి రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలను కేటాయించడాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రాతపూర్వకంగా సమ్మతించిందని తప్పుబట్టారు. తెలంగాణకు 550 టీఎంసీలు కేటాయించాలని కృష్ణా ట్రిబ్యునల్%-%2 ఎదుట వాదనలు వినిపిస్తున్నామని, ఆరు నెలల్లో సానుకూల తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### అప్పుల చెల్లింపులకే సగం నిధులు

బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో నీటిపారుదల శాఖ అస్తవ్యస్తంగా మారిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాల్వల నిర్వహణను నాడు పూర్తిగా గాలికి వదిలేశారని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి బీఆర్ఎస్ సర్కారు రూ.1.81 లక్షల కోట్లు అప్పు చేసినా ఆయకట్టు మాత్రం అభివృద్ధి కాలేదని అన్నారు. ఈ అప్పులభారం నీటిపారుదల శాఖపై తీవ్రంగా పడిందని తెలిపారు. బడ్జెట్‌లో ఈ శాఖకు రూ.22 వేల కోట్లు కేటాయిస్తే, రూ.11 వేల కోట్లు అప్పుల చెల్లింపులకే పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులను పునర్వ్యవస్థీకరించి, వడ్డీలను తగ్గించడంతో పాటు కాలపరిమితి పెంచడం ద్వారా శాఖపై భారం తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### కేటీఆర్‌ను ప్రశాంతంగా వేడుకలు చేసుకోనీయండి: కోమటిరెడ్డి

ఫార్ములా-ఈ రేసు కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ కేసు గురించి మీడియా ప్రశ్నించగా.. కొత్త సంవత్సరం సందర్భంగా కేటీఆర్‌ను రెండుమూడు రోజులు ప్రశాంతంగా వేడుకలు చేసుకోనీయండి అని సెటైర్ వేశారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం బీఆర్ఎస్ హయాంలోనే 70 శాతం భూసేకరణ పూర్తిచేశామన్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రకటనను కోమటిరెడ్డి కొట్టిపారేశారు. గత ప్రభుత్వం యుటిలిటీ చార్జీలు కట్టకపోతే ప్రాజెక్టు నిలిచిపోగా, తాను కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి ప్రాజెక్టును రివైవ్ చేయించినట్టు తెలిపారు. సమీక్షలో ఎమ్మెల్యేలు మందుల సామేలు, లక్ష్మారెడ్డి, బాలూనాయక్, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జలహారతికి ప్రపంచ బ్యాంకు దన్ను

నిధుల నుంచే ఈ మొత్తం ఇవ్వాలన్న యోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విషయంలో ప్రపంచ బ్యాంకు వర్గాలు కూడా సానుకూల దృక్పథంతో ఉన్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు సర్కారు ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేస్తుందని, మంచి ఆలోచనలతో ముందుకు వస్తుందని ఆ వర్గాలు భావిస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కేంద్రం నుంచి కొంత సానుకూలత వ్యక్తమైన తర్వాతే ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు వివరాలను బహిర్గతం చేశారు. ప్రస్తుతం దీని సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పన జరుగుతోంది. 3 నెలల్లో సిద్ధంచేసి కేంద్రానికి పంపి.. అనుమతి వచ్చిన 2-3 నెలల్లో టెండర్లు పిలుస్తామని సీఎం చెప్పారు. కేంద్రంతో సత్సంబంధాలు సాగిస్తున్న ఆయన.. కేంద్రం నుంచి నిధులు సాధించి తెస్తారన్న గట్టి నమ్మకంతో అధికార వర్గాలు ఉన్నాయి.

### మిగతాది భారీ కాంట్రాక్టు కంపెనీల నుంచి..!

కేంద్రం 40 వేల కోట్లు ఇవ్వగా.. ఇంకా మరో రూ.40 వేల కోట్లు జలహారతి ప్రాజెక్టుకు సమీకరించాల్సి ఉంటుంది. ప్రాజెక్టుల పనులు చేపట్టే భారీ కాంట్రాక్టు సంస్థల నుంచి ఈ నిధులు సేకరించి వాటికి పాతికేళ్లపాటు ఏటా కొంత మొత్తం చెల్లించే నమూనా అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం ప్రాథమికంగా అనుకుంటోంది. ఒక పెద్ద కాంట్రాక్టు కంపెనీ ఇప్పటికే కొంత ఆసక్తి చూపి అధ్యయనం చేస్తోంది. ఒక సంస్థ వల్ల కాకపోతే రెండు, మూడు ఏజెన్సీలను కలిపి కన్సార్షియంగా ఏర్పాటు చేసి నిధులు సమీకరించాలని సీఎం అనుకుంటున్నారు.

### ప్రకాశం బ్యారేజీకి ప్రత్యామ్నాయం!

జలహారతి ప్రాజెక్టు తొలిదశలో పోలవరం కుడి కాలువ నుంచి గోదావరి జలాలను విజయవాడ నగరంలోని ప్రకాశం బ్యారేజీలోకి తరలించాలని.. అక్కడి నుంచి నాగార్జునసాగర్ కుడికాలువకు తీసుకెళ్లి కొత్తగా నిర్మించే బొల్లాపల్లి రిజర్వాయరును నింపాలని తొలుత అనుకున్నారు. అయితే ఇప్పుడు అధికారులు ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నారు. బ్యారేజీలోకి కాకుండా మరో మార్గం ద్వారా నీటిని తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి 60 కిలోమీటర్ల దూరంలో నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ ఉంది. అందులోకి గోదావరి జలాలను తీసుకెళ్లాలి. ఇప్పుడు సాగర్ కాలువ ప్రవాహ సామర్థ్యం పది వేల క్యూసెక్కులు మాత్రమే ఉంది. దీనిని 30 వేల క్యూసెక్కులకు విస్తరించాలని తాజాగా భావిస్తున్నారు. గోదావరి జలాలు కలిసే చోటు నుంచి కాలువను వెడల్పు చేయాలనేది యోచన.

# తీర్పు ఇచ్చేదాకా అరెస్టు వద్దు



పలు ప్రశ్నలు వేసింది. హెచ్ఎండీఏ నిధులను ఇలాంటి రేసింగ్‌ల కోసం వినియోగించవచ్చా? ఏ నిబంధనల ప్రకారం ఈ -రేసింగ్‌కు ఖర్చు చేశారు? అని ప్రశ్నించింది. మిగతా ఇద్దరు నిందితులు అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి పిటిషన్‌లు దాఖలు చేశారా? దర్యాప్తు ఎంతవరకు వచ్చింది? ఇప్పటివరకు ఏంచేశారు? అని ఆరా ?తీసింది. దర్యాప్తుపై తాము స్టే ఇవ్వలేదని గుర్తు చేసింది. విదేశీ సంస్థ అయిన ఫార్ములా ఈ-ఆపరేషన్స్ (ఎఫ్ఈవో)కు అక్రమంగా రూ.54 కోట్లు చెల్లించారంటూ మునిసిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ చేసిన ఫిర్యాదుతో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ దవే, గండ్ర మోహన్‌రావు, ప్రభాకర్‌రావు వాదనలు వినిపించారు. "ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లకు కావాల్సిన ముడిసరుకు లేదు. ఎలాంటి నేరం లేకుండానే రాజకీయ కుట్రతో కేసు నమోదు చేశారు. నిధులు సొంతానికి వాడుకున్నట్లు, దుర్వినియోగం చేసినట్లు, నా వాళ్లకు లబ్ధి కలిగేలా వ్యవహరించినట్లు ఎక్కడా నిరూపించలేకపోయారు. చట్టబద్ధమైన ఒప్పందం మేరకు బ్యాంకు ద్వారా జరిగిన లావాదేవీ ఇది" అని కేటీఆర్ పేర్కొన్న అభిప్రాయాలను ఆయన తరఫు న్యాయవాదులు వివరించారు.

### ప్రతి ఉల్లంఘననూ నేరంగా పరిగణించలేం..

ఉల్లంఘనలు జరిగి ఉండొచ్చని, కానీ.. నేరం జరగలేదని కేటీఆర్ న్యాయవాదులు తెలిపారు. "'ప్రతి ఉల్లంఘనకు క్రిమినాలిటీని అంటగట్టలేం. నా అధీనంలో ఉన్న ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్లు ఆరోపణ ఎక్కడా లేదు. అప్పటి మునిసిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్ రూపొందించిన ఫైల్‌కు నేను ఆమోదం తెలిపాను. అంతే తప్ప నేను ఏ ఒప్పందంపైనా సంతకాలు చేయలేదు. రెగ్యులేటరీల అనుమతి పొందాల్సిన బాధ్యత నాది కాదు. కేవలం నాపై ఈ కేసు పెట్టాలనే దురుద్దేశంతోనే గత ప్రభుత్వ వాయిదాలు ఎగవేసి ఒప్పందాన్ని ఉల్లంఘించింది. 'మహ్మద్ వాజిద్ ' కేసులో దురుద్దేశంతో పెట్టే కేసులను కొట్టేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. దురుద్దేశం అనే ఒక్క కారణంతో ఈ కేసును కొట్టేవచ్చు. 'సతీశ్ శర్మ' కేసులో కేవలం అప్రూవల్ ఇచ్చినంత మాత్రాన మంత్రిని బాధ్యులను చేయలేమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. విదేశీ కంపెనీతో ఒప్పందం చేసుకోవద్దని చట్టంలో ఎక్కడైనా ఉందా? అక్రమాలు జరిగినట్లు భావిస్తే.. విదేశీ కంపెనీపై ఎందుకు కేసు పెట్టలేదు? సదరు నిధులను వెనక్కి రప్పించడానికి ఏం చర్యలు తీసుకున్నారు? ఒప్పందం రద్దుకు ఏం చర్యలు తీసుకున్నారు?" అని కేటీఆర్ పేర్కొన్న విషయాన్ని న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. కాగా, ఏసీబీ తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, ఫిర్యాదుదారైన మునిసిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ (రాష్ట్ర ప్రభుత్వం) తరఫున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇలాంటి రేసింగ్‌లకు హెచ్ఎండీఏ నిధులు ఖర్చు చేయకూడదన్నారు. ప్రస్తుత కేసులో నగర అభివృద్ధికి ఖర్చు చేశారా? నిందితుల అభివృద్ధికి ఖర్చు చేశారా? ఇతరుల అభివృద్ధికా? అనేది తేలాల్సి ఉందన్నారు. మిగతా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయలేదని, దానకిశోర్ స్టేట్‌మెంట్‌పే రికార్డు చేశామని తెలిపారు. పిటిషనర్ (కేటీఆర్) దర్యాప్తును అడ్డుకోవాలనే ఉద్దేశంతో తొందరపడి హైకోర్టుకు వచ్చారని పేర్కొన్నారు.

### కేసుకు తగిన ముడిసరుకు ఉంది..!

"గవర్నర్ ఆమోదం తీసుకున్న తర్వాతే కేసు నమోదు చేశాం. ఏసీబీ పెట్టిన సెక్షన్లకు కావాల్సిన ముడిసరుకు ఈ కేసులో పుష్కలంగా ఉంది. తన ఆదేశాలతోనే చెల్లింపులు జరిగినట్లు కేటీఆరే స్వయంగా అంగీకరించారు. పబ్లిక్ సర్వెంట్లు నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి. చెల్లింపులు చేసే ముందు మంత్రిమండలి, ఆర్థికశాఖ అనుమతి పొందలేదు. హెచ్ఎండీఏ రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే తీసుకోవాల్సిన పరిపాలనా అనుమతి తీసుకోలేదు. సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ ఉల్లంఘించారు. విదేశీ మారకంలో చెల్లింపుల ద్వారా ఆర్బీఐ నిబంధనలు, ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. మొత్తమ్మీద గంపగుత్తగా నిబంధనల్ని తుంగలో తొక్కారు. విదేశీ సంస్థతో ఒప్పందానికి ముందు అంతపెద్ద మొత్తం ఎలా చెల్లిస్తారు? ఎఫ్ఐఆర్‌లో అన్ని వివరాలూ ఉండాలని లేదు. దర్యాప్తు జరుగుతున్న కొద్దీ నిందితుల తొలగింపు, కొత్త నిందితులను చేర్చడం జరుగుతుంటాయి. చార్జిషీట్‌లో సంపూర్ణంగా ఉంటాయి. పిటిషనర్ వాదనలన్నీ ట్రయల్ కోర్టులో చెప్పుకోవచ్చు. డబ్బు ఎవరి జేబుకు చేరిందనేది దర్యాప్తులో తేలుతుంది. ఈ దశలో జోక్యం చేసుకోరాదు" అని పేర్కొన్నారు. వాదనల సందర్భంగా పలు సుప్రీంకోర్టు తీర్పులతోపాటు 'చంద్రబాబునాయుడు' కేసు సైతం చర్చకు వచ్చింది. వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది.




## పల్నాడు పై ప్రత్యేక దృష్టి సారించండి - అభివృద్ధికి చేయూత నివ్వండి.

### నరసరావుపేట మండలం, యలమందలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమ సభలో సీఎం కి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అభ్యర్థన



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, డిసెంబర్ 31, నర్సరావుపేట.పల్నాడు ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి చేయూతనివ్వాలని రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు అభ్యర్థించారు. నరసరావుపేట మండలం, యలమందలో ప్రజా వేదికలో మాట్లాడారు. త్రాగు, సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వరికెపూడిసెల ప్రాజెక్టుకు నిధులు సమాకూర్చి పూర్తి చేయాలని, వాటర్ గ్రిడ్ స్కీంను పూర్తిచేయాలని..,గోదావరి – పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని కోరారు. లెదర్ పార్క్ ను పల్నాడు కి మంజూరు చేయాలని.. చివరి దశలో ఉన్న పిడుగురాళ్ల మెడికల్ కాలేజీకి రూ. 250 కోట్లు మంజూరు చేసి నిర్మాణాన్ని పూర్తి చేయాలని.., రైతులకు వీలుగా సబ్సిడీల్లో ట్రాక్టర్లు, తైవాన్ ఇంజన్లు అందజేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇచ్చే 93 పథకాలు గత ప్రభుత్వంలో నిర్వీర్యం అయ్యాయని, గడిచిన ఆరు నెలల్లోని సీఎం చంద్రబాబు నాయుడు 72 పథకాలను పునః ప్రారంభించారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని, ఢిల్లీలో కూడా నిధులు కోసం అవిశ్రామంగా పనిచేస్తున్నారని, దగ్గరగా గమనించామని ఎంపీ అన్నారు.






## ఎక్సైజ్ అధికారులు బార్ అండ్ రెస్టారెంట్ తనిఖీలు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.31. గుడివాడ పట్టణంలో బార్ అండ్ రెస్టారెంట్లపై ఎక్సైజ్ అధికారుల దాడులు చేపట్టారు. సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో పట్టణంలోని బారుల్లో మంగళవారం ఉదయం నుండి ఎక్సెస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. నిబంధన ప్రతిక్రమిస్తూ 24 గంటలు యదేచ్ఛగా మద్యం విక్రయాలు చేస్తున్న కొన్ని బార్లపై ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేశారు. నూతన సంవత్సర వేడుకల ముసుగులో మద్యం విక్రయాలు చేసే బార్లు, వైన్ షాపులపై చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటరమణ హెచ్చరించారు.



## ప్రభుత్వ ఉద్యోగులుపై దాడులకు పాల్పడటం అనైతికం ఉద్యోగులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కడప, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 31:-ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు పాల్పడడం అనైతికమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబును పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... వైసిపి నాయకులు, గుండాలు గతంలో ప్రభుత్వ అధికారులపై దాడులకు పాల్పడడం అలవాటుగా మారిందని ఇకనుంచి అలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అధికారులు వైసీపీ నాయకులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. సంఘటన గురించి ఎలాంటి అధైర్య పడవద్దని.. ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ జరిగిన సహించేది లేదని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కుటుంబ సభ్యులను పరామర్శించి ఎలాంటి ఆందోళన చెందరాదని ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. అనంతరం ఆస్పత్రిలో ఎంపీడీవో కు అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులతో ఆరా తీసి... మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన దేశావత్ మల్లయ్య నాయక్

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, డిసెంబర్ 31.పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురం తండాలో ఒక రోజు ముందుగానే అనగా డిసెంబర్ 31 నాడే జనవరి నెల ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఈ పెన్షన్ల పంపిణీలో వెల్దుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశావత్ మల్లయ్య నాయక్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పెన్షన్లు ఇవ్వటం సంతోషకరం అన్నారు. అలాగే అన్నమాట ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీనే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఏకైక నాయకుడు సిఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. అదేవిధంగా మాచర్ల నియోజకవర్గ కూటమి నాయకులకు, కార్యకర్తలకు, మహిళా కార్యకర్తలకు మరియు టీడీపీ అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సంబేపల్లి, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 31:-అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం, సంబేపల్లి మండలం, నారాయణరెడ్డిగారిపల్లెలోని సచివాలయం నందు రెవిన్యూ సరస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, 22 %ా% భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి అధికారి రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై చిత్తశుద్ధితో భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ



తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు సిబ్బంది తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి బాధితుల నుంచి ఆర్జీలు స్వీకరించారు.

## రైల్వే కోడూర్ బిజెపి మండల అధ్యక్షునిగా.. "సాయం శ్రీధర్ ని".. ఏకగ్రీవంగా ఎన్నిక.

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి "గడ్డం చెంగల్ రాజు" కోడూరు మండల్ ఆర్ట్ కల్చర్ మాజీ అధ్యక్షులు "కోట శ్రీనివాసరావు" బిజెపి నాయకులు కార్యకర్తలు సమక్షాన ఏకగ్రీవంగా ఎన్నిక

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 31 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు పట్టణము నందు భారతీయ జనతా పార్టీ రైల్వే కోడూరు మండలంలో పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మండల అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియ కార్యక్రమాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి గడ్డం చెంగల్ రాజు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కోడూరు మండల హార్టికల్చర్ మాజీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు మరియు మాజీ మండలాధ్యక్షులు బాలసుబ్రమణ్యం కలిసి, యువకుడు పార్టీ విధేయుడు శ్రీ సాయం శ్రీధర్ ని బలపరచగా, మిగిలిన సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వీటి చెంగల్ రెడ్డి , వాకచర్ల సుబ్బారావు , పండేటి శంకర్ రాజు, పులపత్తూరు రామసుబ్బారెడ్డి , జయప్రకాష్ నారాయణ వర్మ, సుగువాసి మల్లికార్జున, దరిసా వెంకట్ రెడ్డి , సతీష్ కుమార్ రాజు, సోడిశెట్టి సుబ్రహ్మణ్యం, పి వి రమణ, సోమేశ్వర ప్రసాద్, అదునుకోట నరసింహులు, కాలప్పగారి రాము, మంకు రమణ, శ్రీమతి సుహాసిని, బత్తల సుబ్రహ్మణ్యం, సాయి ఆచారి, గౌరీ కుమార్, జోగినేని సుబ్బారావు, విజయ్ కుమార్, ఉమామహేశ్వర్ రెడ్డి, సురేంద్ర రాజు,



సాంబయ్య, రత్నమ్మ గారు ,ఉమామహేశ్వరి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .నూతన అధ్యక్షులు శ్రీ సాయం శ్రీధర్ మాట్లాడుతూ కోడూరు మండలంలో పార్టీ సీనియర్ నాయకుల సహాయ సహకారాలతో మాజీ మండలాధ్యక్షుల సూచనలు సలహాలతో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని పెద్దల సమక్షంలో ప్రమాణం చేశారు, ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసినటువంటి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ,మరియు విశ్వ విందు పరిషత్, బజరంగ్ దళ్ సమరసత, వివిధ క్షేత్రాల పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.


## నిబంధనలు పాటించని బి ఈ డి కళాశాల గుర్తింపు రద్దు చేయాలి. ఏబీవీపి

### పేపర్ కే పరిమితమైన బీ.ఈ.డీ కాలేజీలపైన క్రిమినల్ కేసులు పెట్టాలి.

రాయచోటి – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,31అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాయచోటి పట్టణంలోని స్థానిక విలేకరుల సమావేశంలో ఏబీవీపీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ జేపీ నాగిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని బి.ఈ.డి కళాశాలలు నిబంధనలు ఫిజులు రాష్ట్ర ప్రభుత్వ మరియు ఎన్ సి టీ ఈ నిర్దేశించిన ఫిజులు కాకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న బి.ఈ.డి కళాశాలను గుర్తింపులనురద్దు చేయాలని అన్నారు మరియు జిల్లాలోని బి.ఈ.డి కళాశాలలు యూనివర్సిటీ నుండి పర్మిషన్ తెచ్చుకొని కళాశాల ఎక్కడ ఉందొ తెలియని పరిస్థితులు విద్యార్థులు ఉన్నారు. ఎన్ సి టీ నిబంధనలు విరుద్ధంగా కళాశాలలు నడుస్తున్న యూనివర్సిటీ అధికారులు చూస్తూ ఉన్నారు. బి.ఈ.డి కళాశాలలో ఎక్కువ శాతం విద్యార్థులు బయట రాష్ట్ర అడ్మిషన్స్ చేసుకొని కళాశాలకు రాకుండానే అధిక ఫీజులు వసూలు చేసుకొని డిగ్రీ ఇస్తున్నారు. ఎ ఒక్క బి.ఈ.డి కళాశాల గుర్తింపు ఉన్న పాఠశాలలో ఫిల్డ్ వర్క్ చేసేందుకు పాఠశాలలో అనుసంధానం లేకుండా ఉన్నాయి.జిల్లాలోని ఒక్క బి.ఈ.డి కళాశాలకు లైబ్రరీ, సరైన మౌళిక వసతులు లేకుండా ఉన్న యూనివర్సిటీ అధికారులు చూస్తూ ఉన్నారన్నారు.అర్హత కలిగిన ఒక్క లెక్చరర్ లేకుండా కేవలం దానర్జనే ధ్యేయంగా నడుపుతున్నారు.గతంలో ఇలాంటి కళాశాలను గుర్తించి శోకజ్ నోటీసులు ఇచ్చినట్టే ఇచ్చి మళ్లి వారి ముడుపులకు సీడీసీ మరియు ఏపీ ఎస్ కే ఐ తాలోగ్గి అనుమతులు ఇచ్చారు .ఇప్పటికైనా మీ గాఢ నిద్రమని తక్షణమే జిల్లా వ్యాప్తంగా నిబంధనలు పాటించానటువంటి బి.ఈ.డి




కళాశాలలు వాటి యొక్క గుర్తింపు రద్దు చేసి వారి పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్స్ చేస్తుంటి అన్నారు. లేని పక్షంలో సీడీసీ డీన్ ఛాంబర్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యకమంలో టౌన్ సెక్రటరీ పీ.రాజా భువన విజయ్, హితేష్ ,అభిషేక్ ,అజీమ్ మొదలైన విద్యార్థి నాయకులు పాల్గొన్నారు



## ఐసిడిఎస్ సుధాకర్ రావు పదవీ విరమణ కార్యక్రమములో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి – జన సముద్రం డైలీ న్యూస్ డిసెంబర్, 31

రాయచోటి పట్టణం ఎన్జీవో హోమ్ నందు మంగళవారం రోజు పదవి విరమణ పొందుతున్న రాయచోటి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ రావు గారి పదవీ విరమణ కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు విచ్చేసి శాలువ కప్పి సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వృత్తిలో పదవి విరమణ సహజం, సుధాకర్ రావు గారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.....!ఈకార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సంబేపల్లి, జన సముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 31:-

సంబేపల్లి మండలం, ఎర్రగుంట్ల కస్తూరిబా గాంధీ పాఠశాల నందు నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించి గ్రామాలను ఆదర్శ తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు, ఏర్పాటు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలి

**- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి.**



రాయచోటి –జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,31గడచిన సంవత్సరపు అనుభవాలు, జ్ఞాపకాలతో నూతన ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. నూతన ఏడాదిలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు తదితర అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, అభివృద్ధి బాటలో నడవాలని ఆయన అభిలషించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## మంత్రిగారిచే ఆపస్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

రాయచోటి – జన సముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,31ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏపీ యుఎస్ అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మాత్యులు శ్రీ రాంప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆపస్ డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరీ మీద ప్రచురించిన ముఖచిత్రం మరియు క్యాలెండర్ను ఆకర్షణీయంగా రూపొందించారని అన్నారు. ఉపాధ్యాయులు విద్య పట్ల అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహులు ,ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి మధుమతి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరావు, జిల్లా నాయకులు పరశురాం, రామేశ్వర్ ,కవిత ,ఆంజ నేయులు ,సుశీల, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## అనాధ శవంకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ - ఆర్థిక సహాయం

లక్కిరెడ్డిపల్లి –జనసముద్రం న్యూస్ డిసెంబర్ ,31 లక్కిరెడ్డిపల్లి మండలం గాండ్లపల్లి గ్రామం లో జోకా. లక్షుమమ్మ అనే అనాధ చనిపోయిన విషయం మానవతా సంస్థ వాళ్ళు తెలుసుకొని ఆమె అంత్యక్రియల కొరకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున 4000మానవతా అధ్యక్షులు డాక్టర్. షఫీ నాయక్ 2000 కలిపి మొత్తం 6000 కలిపి గ్రామస్తులకు దహన సంస్కారాల కొరకు అందజేసినారు. గ్రామస్తులు మానవతా సమస్త వారికి ధన్యవాదాలు తెలియజేశారు లక్కిరెడ్డిపల్లి మండల పరిసర ప్రాంతాల్లో మానవతా శాంతిరథం, మానవతా ఫ్రీజర్ ను అందుబాటులో ఉంచి గ్రామాల్లో ఎవరైనా చనిపోయినచో వారికి ఉచితంగానే పంపిస్తూ ఉంటారు మానవతా సంస్థ తరఫున పేద విద్యార్థులకు, పేద ప్రజలకు, ఆపదలో ఆర్థికంగా ఆదుకుంటూ ఉంటారు ఈ సమస్త కు చుట్టుపక్కల మంచి పేరు ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు షఫీ నాయక్ డైరెక్టర్. శ్రీరాములు, మానవతా సభ్యులు వేల్పుల. రవి శంకర్, వి. ఆర్.ఓ. కృష్ణ, నాగరాజా తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.

మాచర్ల జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31.పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ మండల విద్యాశాఖాధికారి ఏ.సురేష్ ,ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిలర్ నెంబర్ వి.మురళీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాబోవు నూతన సంవత్సరం అందరికి శుభ ఫలితాలను అందించాలని ఆకాంక్షించారు.అనంతరం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ హనుమంతరావు,యాజమాన్యం వారు రామకృష్ణ , శ్రీధర్ గుప్తా, డాక్టర్ శివ, హరిష్ చంద్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చిన్నారి విద్యార్థుల యాక్టివిటీస్,విషయ పరిజ్ఞానానికి సంబంధించిన సమాచారంతో కూడిన క్యాలెండర్లను రూపొందించడం ఆనవాయితీ వస్తుందన్నారు.కొత్త ఏడాదిలో టెన్త్ క్లాస్ విద్యార్థులు చక్కటి ఫలితాలు సాధించాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, నూతన సంవత్సర క్యాలెండర్స్ ను స్టూడెంట్స్,పేరెంట్స్ కు అందచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం వారు, స్కూల్ ఇన్చార్జి లు గౌరీ, నాగజ్యోతి, శ్రీ లక్ష్మీ రెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుల అంజయనాయక్. విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సంబేపల్లి పశువైద్యాధికారిపై మంత్రి ఆగ్రహం

**పశువైద్యశాలకు తాళాలు వేయడంతో డాక్టర్ పై కఠిన చర్యలు**

**ఆకస్మికంగా సంబేపల్లి పశువైద్యశాలను తనిఖీ చేసిన మంత్రి**

**పశు వైద్యాధికారితో ఫోన్లో మాట్లాడుతున్న మంత్రి**



సంబేపల్లి, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 31:–సంబేపల్లి మండలం, దుద్యాల గ్రామంలోని పశు వైద్యాధికారిపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సంబేపల్లి పర్యటనలో భాగంగా దుద్యాల గ్రామంలోని పశువైద్యశాలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి...సంబేపల్లి పశు వైద్యశాల దగ్గరికి వెళ్ళగానే కార్యాలయానికి తాళాలు వేసి ఎవరూ లేకపోవడంతో మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పశు సమర్థశాఖ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే సంబేపల్లిలో పని చేసే పశువుల డాక్టర్, వారి సిబ్బంది కార్యాలయానికి తాళాలు ఇళ్ల దగ్గర ఉండడం ఏమాత్రం మంచిది కాదన్నారు.ఈ సందర్భంగా మంత్రి వెంటనే పశువుల డాక్టర్ కు ఫోన్ చేసి పశువుల ఆసుపత్రిలో ఎంత మంది పనిచేస్తున్నారు. ఈరోజు ఆఫీసు ఎందుకు తెరవలేదని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుద్యాల గ్రామ ప్రజలు మంత్రితో మాట్లాడుతూ...పశువుల ఆసుపత్రికి డాక్టర్ గాని వారి సిబ్బంది గాని నెలకు రెండు, మూడు రోజులు తప్ప ఎప్పుడూ ఆసుపత్రికి రారన్నారు. దీంతో పశువులకు వ్యాధులు సోకినప్పుడు కనీసం సూది వేసే దిక్కు కూడా లేరని అక్కడి ప్రజలు మంత్రికి ఫిర్యాదు చేశారు. పశు వైద్యాధికారిపై చర్యలు తీసుకోకపోతే సంబేపల్లి మండలంలో పాడి రైతులకు చాలా ఇబ్బందిగా ఉందని వెంటనే పశువుల డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మంత్రికి తెలిపారు. దీంతో మంత్రివర్యులు స్పందించి ఈ సమస్యను పరిశీలించి ఇకనుంచి ప్రతిరోజు పశువుల ఆసుపత్రి తెరిచి ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్, సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రజలకు తెలిపారు

## పెన్షన్ల పంపిణీలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం.. ఇకపై వారికి వెంటనే పెన్షన్ మంజూరు

**భర్త చనిపోతే భార్యకు వెంటనే పింఛన్**



జనసముద్రం న్యూస్ కారంపూడి డిసెంబర్ 31.వితంతువు పింఛన్ నిబంధనలను కూటమి సర్కారు డిసెంబర్ నెలలో సులభతరం చేసింది. భర్త చనిపోతే ఆయన భార్యకు వెంటనే వితంతువు పింఛన్ అందేలా ఏర్పాట్లు చేసింది. కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామం లో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న అరె. చెన్నయ్య వ్యక్తి చనిపోతే వెంటనే ఆయన భార్య ఐనా అరె. రాములమ్మ వితంతువు పింఛను మంజూరు చేయాలని అధికారులను టిడిపి నేతలు పంగులూరి పుల్లయ్య, కొండపల్లి అమరలింగయ్య, ఓగురి.బుల్లబ్బాయి కోరారు. భర్త డిసెంబర్ ఒకటో తారీకున ఉదయం పింఛన్ తీసుకొని .. అనారోగ్యంతో సాయంత్రం చని పోయారు.. దీంతో వెంటనే భార్యకు వితంతువు పెన్షన్ వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో మంగళవారం అరె. రాములమ్మ కు కూటమి నేతలు, అధికారులు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా అరె.రాములమ్మ మాట్లాడుతూ భర్త చనిపోయి.. నెల కాకముందే పింఛన్ అందిందని ఆమె సంతోషం వ్యక్తం చేసింది. గతంలో మనిషి చనిపోతే మళ్లీ తప్పనిసరిగా.. పింఛన్ కు అప్లై చేసుకుంటే.. ఎప్పుడో వచ్చేది.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భర్త చనిపోయిన వెంటనే భార్యకు పింఛన్ అందజేయడం చాలా సంతోషకరమైన విషయం అని ఆమె అన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఒప్పిచర్ల గ్రామంలో నాయకులు కూడా చొరవ తీసుకొని పింఛన్ వచ్చేలా కృషి చేశారని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు ఇంతకు పెద్ద కొడుకులా ఆదుకుంటున్నాడంటూ ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి చిన్న అప్పారావు ,కొండపల్లి గురు ప్రసాద్, చిరుమామిళ్ల రామ లక్ష్మయ్య, ఆందలపల్లి కృష్ణ, ఓగురి. చిన్నోడు, రేబ్బరుపల్లి శివయ్య, అంబేపల్లి అంకారావు, తదితర నాయకులు, కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.



## ఎం ఎల్ సి సి రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన గడికోట శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31

మాజీ మంత్రి, ఎం ఎల్ సి సి రామచంద్రయ్య కుమారుడు విష్ణు స్వరూప్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.సి రామచంద్రయ్య కుటుంబాన్ని మంగళవారం కడపలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, పీలేరు మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్రారెడ్డి లు కలసి పరామర్శించారు.అతని మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.రామచంద్రయ్య కుటుంబానికి దేవుడు మనో నిబ్బరాన్ని ఇవ్వాలని వారు ఆకాంక్షించారు.





## యర్రబాలెం లో జరిగిన జియస్ పి క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఫీల్డ్ విజిట్ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి డిసెంబర్ 31.

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో జియస్ పి క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిట్ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ వారు మాట్లాడుతూ ప్రస్తుతం మిరప పంటలో వచ్చే రసం పీల్చు తామర పురుగు, నల్లి, దోమ వంటి వాటిని ఎలా నివారించాలో రైతులకు ప్రత్యేకంగా వివరించటం జరిగింది. అలాగే వీటి నివారణకు జియస్ పి వారి రావణ్, ఎస్ ఎల్లార్, ప్లేయర్స్ ప్రో మందులను వాడి పంటలను కాపాడుకోవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కంపెనీ వారు పాల్గొన్న రైతులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జియస్ పి పల్నాడు జిల్లా మార్కెటింగ్ మేనేజర్ రోషి రెడ్డి , పిడుగురాళ్ళ మార్కెట్ సేల్స్ ఆఫీసర్ తిలక్ రెడ్డి, దుర్గి ఏరియా సేల్స్ ఆఫీసర్ రాయంకుల వెంకట్రావు మరియు రైతులు పాల్గొన్నారు.



## బాధితుడికి నిత్యావసర సరుకులు అందజేత

విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31. గత సోమవారం అర్ధరాత్రి మాచర్ల మండలం బోధనంపాడు చెంచుకాలనీ గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై ఉడుతల ఈదయ్య అనే వ్యక్తి పూరి గుడిసె దగ్ధమైంది.మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అదేశాలతో మంగళవారం టీడీపీ నాయకులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితుడు ఈదయ్య ను పరామర్శించారు. టీడీపీ అండగా ఉంటుందని బాధితుడికి భరోసా ఇచ్చారు .అనంతరం నిత్యావసర సరుకులతో పాటు 12 వేల రూపాయల నగదును అంద ేజేశారు.ఈ కార్యక్రమంలో వస్తుపూరి శ్రీరామమూర్తి,తగుళ్ల కృష్ణ,రామిశెట్టి సైదారావు, మండల కృష్ణ, వారాల రామారావు,సురేష్,విఆర్వో అంజి తదితరులు పాల్గొన్నారు



## అండర్ 17 క్రికెట్ మరియు కబడ్డీ నందు సత్తా చాటిన పామిడి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31 ( పామిడి )

పామిడి పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు గత ఆదివారం స్టూడెంట్ ఒలంపిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్టూడెంట్స్ ఒలంపిక్ డిస్టిక్ గేమ్స్ నిర్వహించడం జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్ లో పామిడి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అండర్ 17 పురుషుల విభాగంలో క్రికెట్ నందు విన్నర్ గాను మరియు కబడ్డీ నందు రన్నర్ గాను నిలవడం జరిగింది. పాఠశాల సిఈఓ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల శారీరిక మరియు మానసిక దృఢత్వం కోసం స్పోర్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని కావున ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడను ఎంచుకొని చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు తెలియజేశారు . డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రాణిస్తూ ఉండడం ఎంతో గర్వించదగిన విషయమని అని అన్నారు అలాగే పిఈటీ అపర్ణ మరియు విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలి

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి

**సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలి.**

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి**

రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31 గడచిన సంవత్సరపు అనుభవాలు, జ్ఞాపకాలతో నూతన ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్ రెడ్డి ఆకాంక్షించారు. నూతన ఏడాదిలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు తదితర అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, అభివృద్ధి బాటలో నడవాలని ఆయన అభిలసించారు. భగవంతుడి దయ, ప్రజల సహకారంతో రాయచోటి నియోజక వర్గంతో పాటు అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన మనసారా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## అవ్వ,తాతలకు ఒక్క రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం

### -మండల కన్వీనర్ ముసలి రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 31 ( పామిడి రూరల్ )

మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో మన వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు చేనేతలకు డప్పు కార్మికులకు ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేయడమైనదిముందుగా పెన్షన్లు ఇవ్వడం వలన మన రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు కి ప్రతి ఒక్కరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముసలి రెడ్డి,సచివాల సిబ్బంది, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండల సర్వసభ్య సమావేశంలో: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జీలుగుమిల్లి( జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి,

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే బాలరాజు పాల్గొన్నారు. ఇరిగేషన్, ఎన్ ఆర్ జి ఎస్ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ ముందడుగు వేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టే విధంగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. అనంతరం మండలంలో నిర్మించిన నూతన సీసీ రోడ్లను గ్రామాలలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖల వారీగా ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు సరియైన నివేదిక అందించకపోవడంతో వారిపై మండిపడ్డారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు వేస్తుంటే అధికారులు వారి పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం సరైన పద్ధతి కాదు అని వీలైనంత త్వరగా ఆయా గ్రామాలలోని సమస్యలను పరిష్కరించాలని అధికారులను సూచించారు.



## భర్త చనిపోతే భార్యకు మొదటి నెల నుంచే భార్యకు వితంతువు పింఛను అమలు

### మొదటి నెలలోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31 ( పామిడి రూరల్ )

పామిడి మండల పరధి లో ఉన్నటువంటి జి. కొట్టాల గ్రామం నందు,గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచనలు మరియు పామిడి ఇంచార్జ్ అయినటువంటి గుమ్మనూర్ ఈశ్వర్ సూచనలు మేరకు ఎన్టీఆర్ బరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో, గ్రామ సచివాలయం అధికారులు మరియు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఉదయం 5:30 గంటలకే గ్రామ సచివాలయం సిబ్బంది తో కలిసి పెన్షన్ పంపిణీ చెయ్యడం జరిగింది. అందులో భాగంగా భర్త చనిపోతే భార్యకు వచ్చే నెల నుంచి పెన్షన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జి కొట్టాల గ్రామంలో బోయ ముత్యాలు ఇటీవల మరణించడం జరిగింది. ముత్యాలు కి వచ్చే పింఛను తన భార్యకు ఈ నెల నుంచి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పెన్షన్ అందుకున్న ప్రతి అవ్వ, తాత మరియు ప్రతి వికలాంగులు వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జి. తిప్పారెడ్డి, జి. హరి, టి.ఓబులేషు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా 65 లక్షల పెన్షన్ దారులకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ

### -జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,వై. నాగేశ్వరరావు యాదవ్

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31 ( డోన్ )తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం స్థానిక టిడిపి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో కర్నూల్ లోని 31 వ వార్డు నందు సచివాలయ సిబ్బంది మరియు హెల్త్ ఇన్స్పెక్టర్, 31 టీడీపీ నాయకులు వి శైలజ, తెలుగుదేశం పార్టీ బిసి యాదవ సాధికారిక సమితి రాష్ట్ర అధ్యక్షులు వై. నాగేశ్వరరావు యాదవ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 30 సంవత్సరాల లో మొట్టమొదటిసారిగా ఒక్కరోజులో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 2730 కోట్ల పింఛన్ల మొత్తాన్ని అవ్వ తాతలకు పంపిణీ చేసి, వారిచేత శభాష్ అనిపించుకున్న ఘనత ఒక చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఈ సందర్భంగాతెలియజేశారు. రాఘవేంద్ర నగర్ లోని సరస్వతి భర్త చనిపోతే ఒక్క నెలలోనే పెన్షన్ మంజూరు చేసిన ఘనత కేవలం ఒక చంద్రబాబు నాయుడు కే సాధ్యమని చంద్రబాబు నాయుడుకి మరియు టిడిపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 200 పెన్షన్ నుండి 2000లకు 2000 నుంచి 4 వేలకు పెన్షన్లు మంజూరు చేసే అవ్వ తాతలకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చి అందరితో శభాష్ అనిపించుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు.







## సీసీ రోడ్లు నాణ్యత పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రీ

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో సీసీ రోడ్లు నాణ్యతను పరిశీలించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఈ సందర్భంగా మండలంలోని ప్రతి సీసీ రోడ్ల కాంట్రాక్టర్లకు నాణ్యతలో ఎటువంటి లోటుపాటులు ఉండకూడదని, సీసీ రోడ్ల నిర్మాణమైన తరువాత నీటితో బాగా తడపాలని తెలియజేశారు..సంక్రాంతి నాటికి ప్రతి మండలంలోని సిసి రోడ్ల నిర్వహణ కార్యక్రమం పూర్తవాలని తెలియజేశారు..



## గుత్తి పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్,గుమ్మనురు నారాయణ

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 31 ( గుత్తి )

జనవరి 1 వ తేదీన ఇవ్వాల్సిన ఎన్టీయార్ భరోసా పెన్షన్లు ఒక రోజు ముందుగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వా తాతలకు అందజేశారని, అలాగే పెన్షన్ లబ్ధిదారుడు ఎవరైనా చనిపోతే వారి వాళ్ల భార్యకు వచ్చే నెలలోనే పెన్షన్ అందుకునే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా 5402 మందికి కొత్త పెన్షన్ మంజూరు చేయడం జరిగిందని అదేవిధంగా గత రెండు నెలలుగా పెన్షన్ తీసుకొని వారు కూడా మూడు నెలలు ఒకేసారి పెన్షన్ తీసుకునే విధంగా చేయడం జరిగింది అలాగే మిగిలిన పథకాలు కూడా త్వరిత గతిన అమలు చేసేందుకు సిద్దంగా ఉన్నామని వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుత్తి పట్టణంలోని బిసి కాలనీలో గుమ్మనూరు నారాయణ మరియు గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంకే చౌదరి, పవన్ కుమార్బీ సుధాకర్, ప్రతాప్, రామకృష్ణ, శ్రీనివాసులు,వేణు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మాచర్ల, డిసెంబర్ 31.

మాచర్ల నియోజకవర్గ, వెల్దుర్తి మండల ప్రజలకు మరియు కూటమి నాయకులకు, కార్యకర్తలకు మరియు టీడీపీ అభిమానులకి మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం 2025 కి స్వాగతం పలికారు.



## భద్రాచలం రామాలయం వాల్ పోస్టర్లపై సినిమా వాల్ పోస్టులు, క్రైస్తవ సభల వాల్ పోస్టర్లు అంటించడంపై నిరసిస్తూ రామాలయం ఈఓ కు రిపోర్టు చేసిన విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ప్రతినిధులు.

జన సముద్రం డిసెంబర్ 31 బ్యూరో చీఫ్ టిజి ఎపీ

భద్రాచలం ముక్కోటి అధ్యయనోత్సవాల సందర్భంగా భద్రాచల పురవీధుల్లో అంటించినటువంటి రాములవారి వాల్ పోస్టర్ల మీద కావాలనే థియేటర్ యాజమాన్యం వారు కావచ్చు, ఎక్కడో అశ్వరావుపేటలో సారపాకలో జరిగే క్రైస్తవ సభలకు సంబంధించిన పోస్టర్లు కావాలని రామాలయం పోస్టల్ మీద అంటించడం జరుగుతుందని, కావున వారిపై తగు చర్యలు తీసుకునే విధంగా చూడాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రామాలయం ఈవో గారికి వినతిపత్రం అందించడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన రామాలయ ఈవో గారు దీనిపై పంచాయతీ ఇఓ గారికి అలాగే భద్రాచలం పట్టణ పోలీస్ శాఖ వారికి తెలియజేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క్ జిల్లా అధ్యక్షులు ఏకే నాయుడు, భద్రాచలం పట్టణ కార్యదర్శి నాగేశ్వరరావు, అధ్యక్షులు తిరుపతిరావు, ఉపాధ్యక్షులు సిద్ధార్థ, బజరంగ్దళ్ సంయోజిక్ దుర్గా గణేష్ మరియు పరిషత్ కార్యకర్తలు జల్లి, వెంకట్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పాణ్యం సుబ్రమణ్యం స్వామి,

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 31.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మరియు భారతదేశ వ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా సేవ మూర్తులకు సమాజ సేవ చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయాల పార్టీల వారికి అన్ని మతాల వారికి అన్ని కులాల వారికి అన్ని రకాల కళాకారులకు అభిమానులకి అన్ని రకాల వ్యాపారులకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు మరియు అన్ని రంగాల వారికి జే డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు మరియు ఏపీ పిటిడి డి ఇఏ రాష్ట్ర అధ్యక్షులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం 2025 కి స్వాగతం పలికారు.



## మీడియా మిత్రులకు అల్పాహారం ఏర్పాటు చేసిన వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, డిసెంబర్ 31.

ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి నూతన సంవత్సరం సందర్భంగా అల్పాహారం ఏర్పాటు చేశారు. కావున మండలంలోని విలేకరులు అందరూ తప్పకుండా రావాలని ఆయన తెలియజేశారు.




## గొప్ప అన్నదానం గొప్ప వస్త్ర దానం కేక్ కటింగ్

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 31 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలు మండలం నగిరిపాడు పంచాయతిఎన్ ఉప్పరపల్లె బీ.సీ కాలనీ వాస్తవ్యులు మరియు బంధుమిత్రులునగిరిపాడు పంచాయతీలి చిట్వేలు మండలంరైల్వే కోడూరు తాలూకా01-01-2025నూతన సంవత్సరం సందర్భంగా సంక్రాంతి కానుకగొప్ప వస్త్ర దానం, అన్నదానంఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం ముక్కావారి పల్లె నుండి 2.5 కిలోమీటర్స్ దూరంలో వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం (నిత్య అన్నదాన ఆశ్రమం)గొప్ప దయాదాతృ హృదయం కలిగిన దాతలునూతన సంవత్సరం సందర్భంగా 22 మంది వయోవృద్ధ మహిళలకు,దివ్యాంగ మహిళ లకు , ఓయో వృద్ధులు పురుషులకు 29మందికి, చిన్నారులకు బాలికలకు చిన్నారులకు బాలురకు మొత్తం కలిపి దాదాపు 68 మంది కి నూతన వస్త్ర దానం గొప్ప దయాదాతృ హృదయం కలిగిన దాతలువారి చేతులు మీదుగా ఆశ్రమం ద్వారా ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరూ స్వయంగా అందుకోనున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు గొప్ప దయా దాతృ హృదయం కలిగిన దాతలు వారి సొంత గ్రామం తరపున సదరు చిట్వేలి మండలం నగిరిపాడు పంచాయతీ ఎం ఉప్పర పల్లె బీసీ కాలనీ వాస్తవ్యులు వారి గ్రామం తరపున ఎన్ఆర్ఐ ప్రాంతంలో వారి గ్రామస్తుల ఐక్య కలయికతో నియోజకవర్గంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం (నిత్య అన్నదాన ఆశ్రమం) ద్వారా ఆకలి తీర్చుకుంటున్న వారందరికీ సంవత్సరం సందర్భంగా నూతన వస్త్రాలు గొప్ప అన్నదానం జరిపించుటకు ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు నగిరిపాడు గ్రామ వాస్తవ్యులు యాలకశిల వారి వియ్యంకులు విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి ద్వారా ఫోన్ పే రూపంలో 15 వేల రూపాయల నిత్యవసర సరుకులను మరియు అన్నదానం, నూతన వస్త్ర దానం చేయనున్న దాతల తరఫున ఒక ప్రకటనలో పత్రికారంగానికి తెలిపారు దాతలు వారి చేతుల మీదుగా నూతన వస్త్రాలను అందించి వారే స్వయంగా అన్నదానం వారి చేతుల మీదుగా వడ్డించనున్నట్లు దాతల సమాచారం మేరకు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

## నూతన సంవత్సరంలో లక్ష్యాలను ఏర్పర్చుకొని ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించేలా ముందుకు సాగాలి

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జనవరి,01: ప్రతినిధి

నూతన సంవత్సరంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖసంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం -2025 లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, మంచి ఆశయాలతో ముందుకెళ్ళాలని సూచించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితానికి వారి శ్రేయస్సుతో పాటు ఆనందాన్ని తీసుకువస్తుందని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఉన్నతాశయాలను ఏర్పర్చుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ కొత్త సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో ఎల్లవేళలా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ, కలెక్టర్ గౌతమ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## తాయో సీడ్స్ వారి మిరప "మోతి-009" రకం రైతు ప్రదర్శన క్షేత్రం



**- మోతి-009" విత్తనాలు ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటుంది...**

**- ముడుత తెగుల్లను, నల్లిని రానీయకుండా రోగ నిరోదక శక్తి కలిగి ఉంటుంది...**

**- కాయ పొడవు, మంచి రంగుతో అధిక దిగుబడులను ఇస్తుంది...**

**- డిస్ట్రిబ్యూటర్, కంపెనీ టి ఎస్ ఎం తోట మహేందర్, చెన్న శ్రీధర్..**

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ జనవరి,01

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడు తండలో బానోత్ చిన్నబాబు అనే రైతు మిరప వ్యవసాయ క్షేత్రంలో రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ ప్రదర్శన క్షేత్రానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి సూమారు 250 నుండి 300 మంది సన్న చిన్న కారి రైతులతో పాటు డిస్ట్రిబ్యూటర్ శ్రీరామ సీడ్స్ - తోట మహేందర్, కంపెనీ ప్రతినిదులు టి ఎస్ ఎం చెన్న శ్రీధర్ పాల్గొని ఆ మిర్చి రైతును ఘనంగా సన్మానించారు అనంతరం మాట్లాడుతూ తాయో సీడ్స్ కంపెని కోత్త రకం, "మోతి-009" విత్తనాలు ప్రతికూల వాతావరణాన్ని అదిగమించి ముడుత తెగుల్లను తట్టుకోని, రోగ నిరోదక శక్తి కలిగి కాయ పొడవు, మంచి రంగు, కోమ్మ ఎండు కాయ మచ్చును, నల్లిని తట్టుకోని అధిక దిగుబడులతో లాభాలను ఇచ్చే రకం "మోతి-009" అని తెలిపారు. అలాగే మిరప పంటలో తీసుకోవలసిన మెళుకువలను మరియు జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులందరూ "మోతి-009" రకం మిరప విత్తనాలపై తమ అభిప్రాయాలు వ్యక్తిం చేసి వచ్చే సంవత్సరం మోతి-009 రకం మిర్చి విత్తనాలతో సాగు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎ లు విజయ్, ఉపేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కొండల్ యాదవ్



వెల్దండ,జనవరి,01(జనసముద్రం న్యూస్)

పోతేపల్లి గ్రామానికి చెందిన పచ్చిపాల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు,ఈ విషయం తెలుసుకున్న వెల్దండ యువజన బిఆర్ఎస్ మండల నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం కుటుంబ సభ్యులకు 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశరు,మల్లమ్మ మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు శ్రీశైలం యాదవ్, లట్టు యాదవ్, ముంత అల్లాజి యాదవ్, అనిల్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు..

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా

జనవరి,01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావుసందర్శించారు.

పాఠశాలలోనిరికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించడం పై దృష్టి సారించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## తాసిల్దార్ కలిసి వినతి పత్రం అందజేసిన మున్నూరు కాపు సంఘం పెద్దలు



జనసముద్రం న్యూస్.జనవరి,01,

అశ్వారావుపేట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ తో పాటు కుల పెద్దలు..31- 12-2024 నా తాసిల్దార్ కార్యాలయంలో కలవటం జరిగింది.. ఈ సందర్భంగా తాసిల్దార్ మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలను విద్యార్థులకు త్వరితగతిన అందించేలా సహకరించాలని పెద్దలు కోరనైనది. దీనికి తాసిల్దారు తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు, ట్రెజరర్ చిట్టి నాగేంద్రరావు.. మండల యూత్ అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ. పెద్దలు యూఎస్ ప్రకాష్ రావు సత్యనారాయణ, తాడేపల్లి రవి , పాశం రామారావు , కట్టా సుబ్బారావు. లక్కినేని వెంకటరమణ. తిరుమల శెట్టి అప్పారావు, మద్దాల నాగేశ్వరరావు , బాబి, శెట్టిపల్లి రఘురాం, కొల్లు రమేష్ నాయుడు, నరాల శంకర్, తాళ్లపాటి వెంకన్న, పసుపులేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్ర హోత్సవాల

## కరపత్రము క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపి చామల



యాదాద్రి భువనగిరి జిల్లా

జనవరి,01, ,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల ప్రారంభ కరపత్రము మరియు క్యాలెండర్ ను దేవస్థానం చైర్మన్ మరియు ఈవో& స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.

## అక్రమ స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక నిఘా, గర్భస్థలింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ జనవరి,01

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి పిసి అండ్ పీఎన్ డిటి కమిటీ సమావేశం జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. మురళీధర్ అధ్యక్షతన సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ , ఇమేజింగ్ సెంటర్లు, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాలని, ఆయా సెంటర్లలో అర్హత కలిగిన రేడియాలజిస్టులను లేడీ అటెండెరు, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్ , త్రాగునీరు తదితర సౌకర్యాలు, ప్రభుత్వం సూచించిన చెక్ లిస్ట్ ప్రకారం ఉన్న తర్వాతనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, జిల్లాలో అవసరం లేకున్నా స్కానింగ్లు చేస్తే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

పట్టణంలో ఉన్న (34) స్కానింగ్ సెంటర్లు ను కమిటీ సభ్యులు తరచుగా తనిఖీ నిర్వహిస్తూ ఓపి నమోదు వివరాలను, తనిఖీ చేయాలని, స్కానింగ్ కు సంబంధించిన సేవల కోసం వచ్చిన వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ మధ్యన నేషనల్ ఇన్స్పెక్షన్ మానిటరింగ్ కమిటీ జిల్లాలో పర్యటించి వారు చేసిన సూచనల పైన కూడా చర్చించడం జరిగింది.

జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, ఏజెన్సీలు, అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కలిగే విధంగా, కళాజాతుల ద్వారా, పెయింటింగ్స్, వాల్ పోస్టర్స్, లతో ప్రచారం నిర్వహించాలని, అంగన్వాడి, ఆశా కార్యకర్తల క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, శాఖలు స్కానింగ్ సెంటర్లో, నిర్వహణ పై నిఘా పెట్టి సమన్వయంతో పని చేయాలన్నారు.

ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, కమిటీ సభ్యులు పీడియాట్రిషన్ డాక్టర్ జగదీశ్వర్, గైనకాలజిస్ట్ డాక్టర్ చైతన్య స్రవంతి, సిడబ్ల్యూ సి చైర్పర్సన్ డాక్టర్ నాగవాణి, గవర్నమెంట్ ప్లీడరు నగేష్ కుమార్, సిడిపిఓ శిరీష, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకుడు కెవి రాజు, అరుణ్ కుమార్, మనోహర్ , పాల్గొన్నారు

## లోయర్ మానేరు జలాశయం నుంచి ఆయకట్టుకు నీటి విడుదల

## స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





(జనసముద్రం న్యూస్

కరీంనగర్ ప్రతినిధి జనవరి,01)

యాసంగి సీజన్ కు గాను లోయర్ మానేరు జలాశయం నుంచి కాకతీయ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగు నీటి విడుదలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ప్రారంభించారు.

జలాశయం నీటిలో పూలను చల్లి రెగ్యులేటర్ గేట్ వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి కెనాల్ కు నీటి విడుదల ప్రారంభించారు. ఆయకట్టు విస్తీర్ణం, జలాశయం సామర్థ్యం, విడుదల చేస్తున్న నీటి కెపాసిటీ గురించి నీటిపారుదల శాఖ ఎస్.ఈ పెద్ది రమేష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నీటి విడుదల కొనసాగించాలన్నారు.

యాసంగి సీజన్ కు గాను మొత్తం 44.480 టి.ఎం.సిల నీటిని విడుదల చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎస్.ఈ రమేష్ తెలిపారు. మొత్తం 6 లక్షలా 97 వేలా 708 ఎకరాలకు వచ్చే మార్చి 31 వరకు నీటి విడుదలను కొనసాగిస్తామని తెలిపారు. జోన్ 1, జోన్ 2 పరిధిలో ఉన్న ప్రాంతాలకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదలను కొనసాగిస్తామన్నారు.

రోజుకు 4000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని తెలిపారు. 11 టీఎంసీల నీటిని మధ్య మానేరు ద్వారా, ఐదు టీఎంసీల నీటిని ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా సేకరించి విడుదల చేస్తామన్నారు. ప్రస్తుతం లోయర్ మానేరు జలాశయంలో 22.870 టిఎంసిల నీటి నిలువ ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఈఈ నాగభూషన్ రావు, డి.ఈ శ్రీనివాస్, ఏఈఈలు వంశీధర్, దీపిక, సంజన, కిరణ్ పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా..?

## ఇంకా ఎన్ని ప్రాణాలు పోయిన తర్వాత అండర్ పాస్ నిర్మాణం చేపడతారు..?

**-ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ డిమాండ్**





యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి,01

భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్

భువనగిరి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ ఐటిఐ ముందు రెండవ రోజు నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది.ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ అనేకమంది ప్రయాణికులు తమ కుటుంబాలకు బాధ్యత వహించే వాళ్ళు హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోయిన తర్వాత అండర్ పాస్ నిర్మాణం చేపడతారని జహంగీర్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు.ఇప్పటికైనా అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రామకృష్ణాపురం,పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి రాకపోకలు కొనసాగించడానికి అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో తమ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని రాకపోకలు కొనసాగిస్తున్నారని జహంగీర్ ఆవేదన వెలిబుచ్చారు.ఒక రోడ్డు నిర్మాణం జరుగుతున్నప్పుడు ఆ రోడ్డు దాటి ఇతర గ్రామాలకు ప్రజలు ఏ విధంగా పోయి వస్తారో అనే ఇంగిత జ్ఞానం కనీసం నాటి నేటి పాలకులకు లేదా అని అన్నారు.ఆయా గ్రామాల ప్రజలు తమ బతుకు తెరువు కోసం,విద్య కోసం,వైద్యం కోసం,ఉపాధి కోసం భువనగిరి పట్టణానికి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా తప్పదని మరి ఇలాంటి పరిస్థితులలో సరైన రోడ్డు మార్గం లేకపోతే ఎట్లా వల్లా బతుకులు గడుస్తాయని ప్రశ్నించారు.

ఈ రోడ్డు మార్గంలో అండర్ పాస్ నిర్మాణానికి పెద్ద ఖర్చు కూడా కాదని అండర్ పాస్ నిర్మాణానికి అనేక అవకాశాలు ఉన్నాయని వారు సూచించారు.

ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, జిల్లా కలెక్టర్,స్థానిక పార్లమెంట్ సభ్యులు వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి అండర్ పాస్ నిర్మాణం కోసం తగిన బాధ్యత తీసుకోవాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి అండర్ పాస్ నిర్మాణం జరిగే వరకూ ఆయా గ్రామాల ప్రజల ప్రక్షాళన తమ పోరాటాన్ని కొనసాగిస్తామనిప్రభుత్వాన్ని హెచ్చరించారు.

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పట్టణం హనుమాన్ వాడకు సంబంధించిన అనేక మంది వృత్తిదారులు,రాయి కొట్టుకొని కార్మికులు,పొలాల దగ్గరికి వెళ్లే రైతాంగం ఈ హైవే రోడ్డు దాటుతూ చాలామంది ప్రమాదల గురయ్యారని,ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

అనేకమంది ఆయా గ్రామాల సంబంధించిన ప్రజలు రోడ్డు దాటుతూ యాక్సిడెంట్స్ లో 25 మందికి పైగా ప్రాణాలు పోగొట్టుకున్నారని,80 మందికి పైగా కాళ్లు, చేతులు విరిగి శత గాత్రులుగా మారారి వారి కుటుంబాలు కూడా నేటికీ అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలకు సంబంధించిన పెద్దలు ఐక్యంగా అండర్ పాస్ నిర్మాణం చేపట్టే వరకు పోరాటాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బీఎస్పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య,రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు,సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశీల్గౌడ్,మండలఅధ్యక్షులుజనగాంపాండు,మాజీ ఎంపిటిసి అబ్బగాని వెంకటేష్,యువజన సంఘం జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్,రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్,సిపిఎం మండల నాయకులు పెంచికల్ పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సిలివేరి ఎల్లయ్య,రైతు సమన్వయ మండల మాజీ కన్వీనర్ కంచి మల్లయ్య పాల్గొని మాట్లాడగా ఇంకా ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు మందడి సిద్ధారెడ్డి,బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు సిలువేరు మధు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్,మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి,పాండాలమైసయ్య,మోటె ఎల్లయ్య,సిపిఎం శాఖ కార్యదర్శులు సుబ్బురు పోషయ్య,కూకుట్ల కృష్ణ,బోడ ఆంజనేయులు,ఏదునూరి వెంకటేష్,మచ్చ భాస్కర్,బోనగిరిసోమయ్య,బోనగిరిచంద్రమౌళి,పిట్టల కృష్ణయ్య,రాములు,బిక్షపతితదితరులు పాల్గొన్నారు.

అనంతరం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీని,కన్వీనర్ సిలివేరి ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# గడువు తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి

**- నిన్నటి వరకు జిల్లాలో 72 % సర్వే పూర్తి...**
**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..,**

మెదక్ జిల్లా ప్రతినిధి,
డిసెంబర్ 31 ( జనసముద్రం న్యూస్):-
ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను స్వయంగా నమోదు చేస్తున్న జిల్లా పాలన అధికారి రాహుల్ రాజ్ కొల్చారం మండల పరిధిలో చిన్న ఘనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్న తీరును మంగళవారం జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా
ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సర్వే ఇంటింటి కి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్న వివారాలు సంబంధిత డాక్యుమెంట్ల ను సేకరించి మొబైల్ యాప్ ద్వారా అడుగుతున్న అన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సర్వేలో మూడు ఫోటోలు తీసుకోవడం జరుగుతుంది ఒకటి ఇంటి యజమాని, రెండవది ఇంటిలోపల, మూడవది ఇంటిబయట. సర్వేయర్ సరిగా ఇంటిలోపల ఫోటో సరిగా తీయకపోవడం తో స్వయంగా జిల్లా పాలనాధికారి ఫోటో తీసి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో ఒక లక్ష 91 వేల దరఖాస్తులు ప్రజాపాలన పెట్టుకోవడం జరిగిందనీ, నిన్నటి వరకు72% శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు.





మిగితా 38% గడువు తేదీలోపు పూర్తి చేయాలనీ సంబంధిత ఎంపీడీవో లు, ప్రత్యేక అధికారులు, నిర్దేశం చేసి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.
ఈ సర్వేను సర్వేయర్ లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు తీసుకోవాలని, ఇందిరమ్మ కమిటి సభ్యులు తప్పకుండా ఈ సర్వేలో పాల్గొనాలని, సర్వేకు సంబంధించిన ప్రతి అవసరం ఉన్న డాక్యుమెంట్లను ఇంటి సభ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలని అన్నారు. అలాగే మున్సిపాలిటీల్లో కూడా ఈ సర్వే పూర్తి చేయాలనీ ఆదేశించారు. సర్వే అనంతరం ఐదు శాతం ఎంపీడీవో లు మున్సిపల్ కమిషనర్ లు సూపర్ చెక్ చేయడం జరుగుతుందని, సర్వే లో పేరు , వివరాలు, ఫొటో , తదితర సరిగా ఉందా లేదా చెక్ చేసిన తరువాత ప్రభుత్వానికినివేదికలు పంపించడం జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి విడతలో, రెండో విడత లో అర్హులు ఎంత మంది ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇల్లు మంజురయ్యే అవకాశం ఉంటుందనిఈ సర్వేకు మీరందరూ సహకరించాలని అన్నారు.
ఇందిరమ్మ కమిటీ పంచాయతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలనీ అన్నారు.
కొల్చారం మండలం గ్రామాలలో సందర్శించి ఇప్పటి వరకు ఎన్ని నమోదు చేశారని అడిగి తెలుసుకొని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, తొందరపాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా నమోదు చేయాలని మోబైల్ యాప్ లో నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి , ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్టరు అడుగగా, యాప్ స్పీడ్ గానే ఉందని, ఫోటోలు సేవ్ అవుతున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. యాప్ లో సమస్యల పరిష్కారానికి జిల్లాస్థాయిలో ఈడియం సందీప్
అడిగి సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట కొల్చారం ఎంపీడీవో కృష్ణవేణి, సర్వేయర్లు , పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తలారి వెంకటేశ్వరరావు 12 వ వర్ధంతి.

## మరణించినా ప్రజల హృదయాల్లో నిలిచి ఉండేది కమ్యూనిస్టులే : సిపిఐ నేతలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 31, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అజరామరమైన పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,చావా మురళీకృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు అన్నారు.మంగళవారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు 12 వర్ధంతిని ఆయన స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు.
ముందుగా స్మారక స్థూపం వద్ద పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు జెండాను ఆవిష్కరించారు.అనంతరం శిలివేరు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ, స్వతంత్ర పోరాటం నుంచి పురుడు పోసుకున్న సిపిఐ పెత్తందారుల కబంధహస్తాల్లో నలుగుతూ పెట్టుబడిదారుల కుట్రలకు బలవుతున్న నిర్భాగ్యుల వెంట ఎప్పుడు ఎర్రజెండా ఉంటుందని కార్మిక శ్రామిక హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తూ 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టు





పార్టీ చాలామంది యోధుల్ని కోల్పోవడం దురదృష్టకరమని అందులో తలారి వెంకటేశ్వరరావు ఒకరని ఆవేదన వ్యక్తం చేశారు.తలారి వెంకటేశ్వరరావు మధిర మండలం దెందుకూరు గ్రామంలో జన్మించి మొదటి నుండి ఆయన తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించారని ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం వెంకటేశ్వరరావు చేసిన కృషి మరవలేనిది అన్నారు.తలారి మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ రోజుల్లో ఆయనతో కలిసి అనేక రాష్ట్రస్థాయి ఉద్యమాల్లో పాల్గొన్నామని పేదల కోసం ఖమ్మం మహబూబాద్ జిల్లాలో వెంకటేశ్వరరావు చేసిన కృషి అజరామరమైంది అని కొనియాడారు.ఆయన సేవలకు గుర్తుగా మహబూబాద్ లో తలారి వెంకటేశ్వరరావు నగర్ గా ఆయన పేరు పెట్టడం అభినందనీయమన్నారు.వారి వారసులుగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.తలారి 12వ వర్ధంతి సందర్భంగా వారు తలారి స్మారక స్థూపం వద్ద ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మధిర పట్టణ సహకార కార్యదర్శి మంగళగిరి రామాంజనేయం,తలారి రమేష్,అన్నవరపుసత్యనారాయణ,జల్లాబ్రహ్మం, రంగు నాగ కృష్ణ,బుల్లి రావు,నరసింహారావు, తలారి ఏడుకొండలు,తలారి వెంకటేశ్వర్లు(రైల్వే)తలారి నాగేంద్రమ్మ,తలారిదయామని,తదితరులుపాల్గొన్నారు.

# జలాల్పూర్ చెరువు కట్టను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం

**- చెరువు కట్ట మూలమలుపుల పరిశీలన**
**- తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకై**
**రూ.20లక్షలతో ఏర్పాటు చేయనున్న సంరక్షణక ఏర్పాట్ల గూర్చి ఆర్ అండ్ బి అధికారులతో చర్చ**

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.31,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామ శివారులో గల చెరువు కట్టను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం రోజున సందర్శించారు.ఈ సందర్భంగా తరచు ప్రమాదాలకు అడ్డాగా మారిన చెరువు కట్ట మూలమలుపులను ప్రమాదాలు జరిగిన స్థలాలను పరిశీలించారు.తరచూ ప్రమాదాలు





వెంటతున్న తీరును కాంగ్రెస్ మండల,పట్టణ,గ్రామ శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్,భారత లవ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డిలు ఎమ్మెల్యేకు వివరించారు.ప్రమాదాలు జరగకుండా చేయాల్సిన ఏర్పాట్లు అన్ని చేయాలని సంబంధిత ఆర్అండ్‌బిఅధికారులనుఎమ్మెల్యే ఆదేశించారు.
ఎమ్మెల్యేవెంట ఆర్ అండ్ బి డి.ఈ సుగంధర్,ఏ.ఈ లింగయ్య,కాంగ్రెస్ నేతలు సామ మధుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి,కళ్లెం రాఘవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,భూపాల్‌రెడ్డి,మర్రినరసింహారెడ్డి,శ్రీనివాస్,అంజయ్య గౌడ్,జె శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పద్మశాలి సంఘం గార్ల మండల కమిటీ సమావేశం

## ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31
మహబూబాబాద్ జిల్లా గార్ల, మండల పద్మశాలి సంఘ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,వేముల వెంకన్న ప్రసంగిస్తూ పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి అంటే అందరూ ఐకమత్యంగా చైతన్యంతో ముందుకు పోవాలని మన పిల్లలకు ఉన్నత చదువులు చదివించాలని అప్పుడే మన కలలు నెరవేరుతాయని వారి ఉజ్వల భవిష్యత్తుకు మనమందరం కృషి చేయాలని అన్నారు మహబూబాబాద్ లో టెక్స్టైల్ పార్కు కోసము మేము అహర్నిశలు కృషి చేస్తున్నామని దానికి రాష్ట్ర



ప్రభుత్వం అనుమతి కోసము ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు... ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, , జిల్లా యూత్ ప్రెసిడెంట్, దొంతు పురుషోత్తం.. ఏ జి పి తాటిపాముల సునీత. మండల నాయకులు.. గార్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన పద్మశాలి .బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆకస్మికంగా ఉస్మానియా హాస్పిటల్ ను సందర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ,జనవరి,01(జనసముద్రం న్యూస్)
ప్రతి ఒక్కరు నాణ్యత గల ఆహారం పొందడమే ఆహార భద్రత లక్ష్యమని ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి మరియు వారి హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అన్నారు,మంగళవారం ఉస్మానియా హాస్పిటల్ లో ఫుడ్ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు భోజనాన్ని పరిశీలించారు,రోగులకు భోజనం సరిగ్గా అందుతుందా లేదా వారికి మెనూ ప్రకారం భోజనం పెడ్తున్నారా లేదా పరిశీలించడం జరిగింది.రోగుల ఆహారం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుంది,ఆరోగ్యకరమైన భోజనం తీసుకోవడం రోగుల హక్కు అని,నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ ఆక్ట్-2013 ఉద్దేశం అని తెలిపారు,తరువాత రోగులకు పెడుతున్న ఆహార నిల్వలను, కూరగాయలను,బియ్యం నిల్వలను,చపాతీలను నాణ్యతను పరిశీలించి,ఎగ్స్ చిన్నగా ఉండడం కమిషన్ బృందం దృష్టికి వచ్చిందని ఈ విషయంపై ఎగ్స్ సప్లయరును వివరణ ఇవ్వాలని అన్నారు.ఇలాగే సప్లై చేస్తే చర్యలు తప్పవని కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు,ప్రతి ఒక్కరికి



నాణ్యమైన ఆహారం అందడమే చట్టం ఉద్దేశమని,పౌష్టిక ఆహారం అందించాలనేది చట్టంలో విఫలంగా ఉందని,ప్రజలకు ఉన్న హక్కులపై వారికి తెలిసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,చట్టం పరిపూర్ణంగా అమలు అయితేనే లక్ష్యం నెరవేరుతుందని కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అధికారులను సూచించారు,ఈ సమీక్ష సమావేశంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు ఆర్ఎంఓ,అధికారులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపిన...

## – తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్...



మెదక్ జిల్లా ప్రతినిధి, జనవరి,01 ( జనసముద్రం న్యూస్): గడిచిన క్షణాన్ని స్మరిస్తూ..రాబోయే క్షణాన్ని ఊహిస్తూ..ఉదయించే ఉషస్సుల కోసం ఎదురుచూస్తూ నూతన సంవత్సరంలోకి అడివిడుతున్న మెదక్ జిల్లా, చేగుంట మండల ప్రజలకు చేగుంట మండలం చందాయి పేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరానికి సంబంధించి చేగుంట మండల ప్రజలకు పలు సూచనలు చేశారు. మండలంలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అధిక మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని యువకులకు సూచించారు. సంతోషకరమైన రోజుని..విషాదకరంగా చేసుకోవద్దన్నారు. సంతోషకరంగా, సురక్షితంగా నూతన సంవత్సర వేడుకలను తమ తమ కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి జరుపుకోవాల ని స్వర్ణలత భాగ్యరాజ్ తెలిపారు.

# జనసముద్రం న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

జనసముద్రం న్యూస్,జనవరి,01 జైపూర్:
జనసముద్రం న్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంచిర్యాల ఆర్డిఓ గూడూరి శ్రీనివాసరావు ఆవిష్కరించారు మంచిర్యాల ఆర్డీవో గూడూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలలు నాలుగవ మూల స్తంభమని పత్రికలు ప్రజా శ్రేయస్సు కొరకు పనిచేయాలని ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులను పత్రికల ద్వారా ఇటు సమాజానికి అధికారుల దృష్టికి తీసుకురావాలని అలాగే సమాజంలో జరుగుతున్న మంచి చెడును ప్రజల ముందు ఉంచాలని పత్రికలు ప్రజా శ్రేయస్సు కొరకు పనిచేయాలన్నారు జన సముద్రం న్యూస్ రానున్న రోజులలో ఇంకా ఉన్నతమైన స్థితిలోకి వెళ్లాలని వారు ఆకాంక్షించారు



ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సిరిపురం మధుకర్ మహమ్మద్ నజీర్ గద్దల శంకర్ పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు





జనసముద్రం న్యూస్,జనవరి,01: డిండి :
తెలంగాణ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి శ్రేణుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంతోజీ లక్ష్మయ్య జన్మదినం సందర్భంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని బాలసదనంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాలసదనంలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ముంతోజి లక్ష్మయ్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.
తదానంతరం బాల సదనంబృందానికి,చిన్నారులతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శి అజీమ్,కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి ఆనంద్,కార్యవర్గ సభ్యులు ప్రకాష్,ఖాజా,మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి హై స్కూల్ లో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31:
మహబూబాబాద్ నూతన సంవత్సరం రాబోతున్న తరుణంలో గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ లో విద్యార్థిని విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేస్తూ పాఠశాలను రంగులతో పూలతో అలంకరించుకొని ఉపాధ్యాయులతో కలిసి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొనకంచి రామకృష్ణ మాట్లాడుతూ పాత సంవత్సరంలో మీరు సాధించిన విజయాలు అపజయాలు అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ రాబోయే కొత్త సంవత్సరంలో ఎన్నో విజయాలు సాధించాలని



విద్యార్థిని విద్యార్థులు ఆయురారోగ్యాలతో ఉండాలని పిల్లల్ని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రావు మరియు మమత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 01,జనవరి,2025

## నూతన సంవత్సరంలో లక్ష్యాలను ఏర్పర్చుకొని ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించేలా ముందుకు సాగాలి

### జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన -టీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జనసముద్రం న్యూస్ 31: ప్రతినిధి
నూతన సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖసంతోషాలతో విలసిల్లాలని టిఆర్ఎస్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. 2024 డిసెంబర్ 31 పాత సంవత్సరంలో జరిగిన స్మృతులను స్మరించుకుంటూ బాయ్ బాయ్ చెపుతూ పాత సంవత్సరము వీడనాడుతూ సరి కొత్త వసంతాలతో కొత్త ధనముతో ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం %-%2025 లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, మంచి ఆశయాలతో ముందుకెళ్ళాలని సూచించారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలకు ప్రతి ఒక్కరి జీవితానికి వారి శ్రేయస్సుతో పాటు ఆనందాన్ని తీసుకువస్తుందని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఉన్నతాశయాలను ఏర్పర్చుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు.
అలాగే నిబంధనలను పాటిస్తూ కొత్త సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాల్సిందిగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ తెలిపారు. మా మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అభివృద్ధి ప్రదాత నిత్యం ప్రజల కోసం సేవ చేస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న మా భువనగిరిమాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి జిల్లా ప్రజలందరు బిఆర్ఎస్ నాయకులకు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో ఎల్లవేళలా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ, బిఆర్ఎస్ జిల్లా మండల నాయకులకు గ్రామ నాయకులు ర్యాకల శ్రీనివాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా నాయకుడు తలారి వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివ

### తలారి వెంకటేశ్వరరావు 12వ వర్ధంతి సభలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
మహబూబాబాద్ ,డిసెంబర్ 31:
మహబూబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక వివేకానంద సెంటర్ లో ప్రజానాయకుడు మహబూబాద్ మాజీ సిపిఐ సహాయ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు 12వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వర్ధంతి కార్యక్రమానికి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహబూబాద్ ప్రాంత సిపిఐ పార్టీకి తలారి వెంకటేశ్వరరావు చేసిన సేవలు మరువలేనివి అన్నారు.పాత బజార్ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు నిత్యం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలకై అనునిత్యం పోరాడేవారు వెంకటేశ్వరరావు అన్నారు.తెలంగాణ ఉద్యమంలో వెంకటేశ్వర కీలక భూమిక పోషించారని తెలంగాణ ఉద్యమంలో బందు పాటించినప్పుడల్లా ఉద్యమాన్ని ముందుకు నడిపిన వ్యక్తి తలారి వెంకటేశ్వరరావు అన్నారు.భూ పోరాటాలలో కూడా ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు.
తలారి వెంకటేశ్వరరావు చేసిన సేవలకు సిపిఐ ఏర్పాటు చేసిన కాలనీకి తలారి వెంకటేశ్వరరావు కాలనీగా నామకరణం చేయడం జరిగింది అన్నారు.తలారి వెంకటేశ్వరరావు సేవలను



ఇళ్ల స్థలాలు,ఇండ్లు పొందిన పేదలు మరవలేమని,అనతి కాలంలోనే మంచి నాయకులను కమ్యూనిస్టు పార్టీ కోల్పోవడం దురదృష్టకరమని భారత కమయునిస్టు పార్టీకి తీరని లోటుగా భావిస్తూ,అమరుల ఆశయ సాధన కోసం మరింత కృషి చేయాలని వారు కోరారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో పెరుగు కుమార్,రేషపల్లి నవీన్, ఆబోతు అశోక్,హర్షవర్ధన్ మిరియాల మల్లికార్జున్, బాధావతు బాలాజీ,రాగం మల్లయ్య, తలారి వెంకటేశ్వరరావు కుమార్తె కుమారి,గాదం శ్యాం ప్రసాద్,యాదవ్,డి.రమేష్, కోనా సత్యం,బోల్ల , చిలువేరు వికాస్,మద్దినేని నర్సమ్మ,ఐలయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్- 2025 డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, మంగళవారం, డిసెంబర్ 31:
టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర డైరీ, వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లను మంగళవారం నాడు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2025 డైరీ, క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లు ఆకర్షణీయంగా ఉన్నాయని, ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాలెండర్లు, డైరీలు దిక్సూచిగా ఉపయోగపడతాయని అన్నారు. విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించే విధంగా తగు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు .రామకృష్ణ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్



యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షురాలు బి. సౌభాగ్య లక్ష్మి, మండల కార్యదర్శి పి.నరసింహారావు, సీనియర్ నాయకులు నరసింహ చార్యులు, నాగ మహేష్, బి.వెంకన్న, గౌసుద్దీన్, పి. సరస్వతి, ఎం. మురళి జల్లా సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, మంగతయారు, కృష్ణకుమారి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలి

### గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ,జనవరి,01(జనసముద్రం న్యూస్)
గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగి ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో రాణించాలని వెల్లండ మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు.. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పై చర్చించారు.. క్యాలెండర్ ఆవిష్కరణకు ప్రతి ఒక్కరు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మట్ట నిరంజన్ గౌడ్, ఎంఎస్ గౌడ్, పాల శ్రీను గౌడ్, మహేశ్వర్ గౌడ్,నాగరాజు గౌడ్, చంద్రకాంత్ గౌడ్, ప్రేమ్ గౌడ్, మల్లేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## బోర్ వెల్ కు మోటార్ అందజేత

జనసముద్రం న్యూస్, జైపూర్:
జైపూర్ మండలంలోని నర్వ గ్రామంలో ఎస్సీ కాలనీలో బోర్ వెల్ మోటారు చెడిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్సీ కాలనీ ప్రజలు నర్వ గ్రామకాంగ్రెస్ పార్టీ నాయకులు అగిడి లింగన్న (శివ) దృష్టికి తీసుకుపోవడంతో తన సొంత డబ్బులతో బోర్ వెల్ కు మోటారు అందజేశారు స్థానిక వార్డు ప్రజలు అగిడి లింగన్న (శివ) కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామగిరి వెంకటేష్ గోమాస వెంకటేష్ జాడి శంకర్ మహిళలు పాల్గొన్నారు



## టీ యస్ యు టీ యఫ్ క్యాలెండర్స్, డైరీలు ఆవిష్కరణ.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 31, మండల వనరుల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు, అధ్యాపకదర్శిని, స్టికర్ క్యాలెండర్లు మండల విద్యాశాఖాధికారి శ్రీ బి మురళీమోహన్ గారు, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీ యస్ యు టీ యఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ...
ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు ఉపాధ్యాయులు మరింత కష్టపడి బాధ్యతగా పనిచేయాలని, మన హక్కులు సాధించుకునేందుకు ఐక్య ఉద్యమాలలో పాల్గొనాలని ఈ మధ్యకాలంలో వివిధ పాఠశాలల్లో గురుకుల విద్యాలయాల్లో జరుగుతున్నటువంటి వరుస




సంఘట లకు ఉపాధ్యాయులను హెచ్ఎంలను ప్రిన్సిపాల్సిని బాధ్యతలు చేస్తూ వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది దీని సమగ్రంగా విచారం చేసి మాత్రమే వారిపై చర్యలు తీసుకోవాలి తప్ప ఇటువంటి సంఘటనలను బాధ్యులు చేయటం సమంజసం కాదని అలానే 25 రోజుల నుంచి కేజీబీ ఉపాధ్యాయులు సమగ్ర శిక్షణ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని వారివి న్యాయమైన డిమాండ్లు వాటిని వెంటనే పరిష్కరించి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఎంఈఓ గారు మాట్లాడుతూ క్యాలెండర్ డైరీ అధ్యాపకదర్శిని ఉపాధ్యాయులకు సర్వీసులు పట్ల ఎంతో అవగాహన కల్పిస్తుందని వీటిలో ఎంతో సమాచారం ఉందని ఈ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు మండల శాఖ ఉపాధ్యక్షులు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కంచర్ల శ్రీనివాసరావు, నంద్రు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కోశాధికారి నీలం సైదారావు, రావిరాల భరత్, ఎం శ్రీనివాస్ రావు, పుల్లారావు, ఖాజా మొహిద్దిన్,మురళి, నాగమణి,రాజేశ్వరి, నాగమల్లేశ్వరి, జి.శ్రీనివాస రావు,సందీప్,సుధాకర్, శిరీష,సుబ్బరామరాజు,రాంబాబు,సత్యనారాయణ,ర వికుమార్ నరసింహారావు,నాగరాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యా హాస్పిటల్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.31)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీలో 2024 సంవత్సరానికి వీడ్కోలు తెలుపుచూ,2025 సంవత్సరానికి స్వాగతం తెలియపరుస్తూ ఏ.నగేష్ అధ్యక్షతన శ్రీ విద్యా హాస్పిటల్ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ దాసారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,రాష్ట్ర నాయకులు డాక్టర్ మీసాల మల్లేష్ పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా దాసారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ పట్టణంలో శ్రీ విద్య హాస్పిటల్ మరియు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినామని మాకు సహకరించిన ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలందరికీ ఉమ్మడి ఘట్కేసర్ మండల ప్రజలందరికీ 2025 సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఘట్కేసర్మున్సిపల్ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేష్,కే.రవీందర్,బేతాళ నరసింహ రావు ,డాక్టర్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,రామోజీ,బిక్కు నాయక్,మేకల దాస్,మేకల నర్సింగ్ రావ్,అరుణ్ కుమార్,మాజీసర్పంచులు,వార్డుమెంబర్లు,ఎంపీటీసీ లు,అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### -బిజెపి రాష్ట్ర నాయకుడు తడిసిన రాజశేఖర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ కోహెడ
డిసెంబర్ 31: ( కోహెడ ప్రసాదరావు)
బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పనిచేస్తూనే ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు సాగిస్తూ గ్రామంలో కాషాయ ప్రజాప్రతినిధులు గెలుపొందెలా పనిచేయాలని సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలోమంగళవారంపార్టీకార్యకర్తలసమావేశంలో ఆయన పాల్గొన్నారు.
బీఆర్ఎస్కాంగ్రెస్ప్రభుత్వవైఫల్యాలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల్లో మమేకమై నాయకులుగా ఎదగాలని బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తంగాళ్లపల్లి గ్రామంలో రోడ్డు పనులతో గతంలో ఉన్న పార్టీ జెండా గద్దె తీసివేయడంతో నూతనంగా గద్దె నిర్మాణం చేసి ఈరోజున బిజెపి జెండా



ఆవిష్కరణ స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని యాదయ్య ఆవిష్కరణ చేసిన అనంతరం కిష్టస్వామి గుట్టపై బిజెపి గ్రామశాఖ విస్తృతస్థాయి సమావేశం గ్రామ అధ్యక్షుడు బోయిని యాదయ్య అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా తడిసిన రాజశేఖర్ రెడ్డి, విశిష్టఅతిథిగాఖమ్మంవేంకటేశంపాల్గొనిసమావేశంలో పలువురు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి చేయవలసిన పరిస్థితులను విని కార్యకర్తలకు పార్టీ బలోపేతానికి ప్రజల్లో పార్టీని తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.
సమావేశంఅనంతరం తాజమాజి బూత్ అధ్యక్షులకు నూతన బిజెపి బూత్ అధ్యక్షులను శాలువతో ఘనంగా తడిసిన రాజశేఖర్ రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ బూత్ అధ్యక్షులు బోయిని యాదయ్య, జోగు చందు, ముప్పిడి గోపాల్ రెడ్డి తో పాటుగా బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఎర్రవెల్లి హరిదాస్, మాజీ చైర్మన్ ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల శ్రీనివాస్, పార్టీ శ్రేణులు పిల్లి ప్రకాష్, ధ్యాగల శేఖర్, నాగవెల్లి వెంకటేష్, బుర్ర రమేష్, బుర్ర రాజేష్, పరకాల శ్రీనివాస్, రాగి కృష్ణందర్, పిల్లి సత్తయ్య, తడిసిన రాజిరెడ్డి, కొత్తూరు రమేష్, కొత్తూరు కిష్టయ్య, శ్రీరాముల రాములు, గడ్డం అంజయ్య, కొత్తూరి రాఘవులు, కొత్తూరు లింగయ్య, చొప్పరి లింగయ్య, చొప్పరి రాజయ్య, బిట్ల వెంకట్ నర్స్, సంపత్, నారాయణరెడ్డి మాటేటి వెంకటరాజ్యం, కట్ట రాజు, కూన సంపత్, మేదర రాజ్ కుమార్, మీర్జాపురం శ్రీకాంత్, మీర్జాపురం సంపత్, తదితరులున్నారు.

## మండల ప్రజలకు నూతన శుభాకాంక్షలు.

### - కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు...

మెదక్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 31
( జన సముద్రం న్యూస్):-
నూతనసంవత్సరంలో జరగబోయే కార్యక్రమాలు.... పంటలు పండించే రైతులు... పాడి పశువులు... ప్రజా ప్రతినిధులు... అధికారులు... కొల్చారం మండల ప్రజలకు గత 2024 సంవత్సరం ముగించుకుని 2025లోకి అడుగుపెడుతున్న సందర్భంగా కొల్చారం మండలం ప్రజలకు నూతన శుభాకాంక్షలుతెలుపుతున్నానని కొల్చారం బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన క్షణాన్ని.. స్మరిస్తూ... రాబోయే క్షణాన్ని ఊహిస్తూ... సంవత్సర కాలమంతా మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు వేస్తున్న వరి పంటలలో, పంటలు బాగా పండించి రైతుల్లో ఆనందం వెదజల్లేలా 2025 సంవత్సరం కాలమంతా ప్రజలకు ఎటువంటి అటంకాలు జరగకుండా,తమతమకుటుంబాలతోసుఖసంతోషాల తో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుని మనసారా కోరుకుంటూ, కొల్చారం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నానని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ తుంకులపల్లి సంతోష్ రావు తెలిపారు.

## ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయం ఉద్యోగి యోగేష్ ని సత్కరించిన కౌన్సిలర్ రమాదేవి మహిపాల్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్ 31)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్యాలయంలో యోగేష్ కృషి ఎంతగానో ఉందని.స్వచ్ సర్వేక్షన్ అవార్డు రెండు సార్ల రావడానికి చాలా కృషి చేశారని (ఎన్ఎఫ్సీ నగర్) 2వ వార్డ్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ అన్నారు.ప్రతి ఒక్కరికి ఆత్మీయ పలకరింపు ఉండేదని మరియు కార్యాలయం దగ్గరికి వచ్చిన ప్రజల అందరికి స్పందించేవారు.అలాంటి అబ్బాయి వెళ్లడం బాధగా ఉంది.యోగేష్ కి మంచి ఉద్యోగం వచ్చి వెళ్తున్నందుకు సంతోషంగా ఉందని,మున్సిపల్ కార్యాలయం దగ్గరికి వచ్చిన ప్రజల అందరికి స్పందించినందుకు కౌన్సిలర్ రమాదేవి మహిపాల్ మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగి యోగేష్ ని శాలువాతో సత్కరించడము జరింగింది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్



జన సముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 31: (కోహెడ ప్రసాదరావు)
నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రజలకు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో శాసనసభ్యులుగా, రాష్ట్ర మంత్రిగా హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే మీ బిడ్డగా మీకు 2025 వ సంవత్సరం లో శుభం జరగాలని కోరుకుంటూ నట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సంవత్సరం లో రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కాంక్షించారు.

# ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడిగా నీల రవీందర్





జనసముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 31 :(కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా

కోహెడ మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ గౌరవాధ్యక్షుడిగా పట్ట ణంలో ప్రముఖ వ్యాపారి నీల రవీందర్ ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. కోహెడ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ నందు మండల ఆర్యవైశ్య సంఘ అమావాస్య 75 వ సమావేశం సోమ వారం జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షతగా మల్యాల కరుణాకర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శ కార్యవర్గ సభ్యుల ఎన్నికల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు ఐత రత్నాకర్ సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తణుకు ఆంజనేయులు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ గుప్తా ఆర్యవైశ్య మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చందా శ్రీనివాస్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువ విభాగం అధ్యక్షులు మాంకాల నగేష్ ఆర్యవైశ్య సంఘ డివిజన్ అధ్యక్షులు నూకల కైలాసం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ్లె రాజుగారు జిల్లా ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ కార్యదర్శి గౌరుశెట్టి సత్యనారాయణ వీరందరూ నాయకులు కలిసి కోహెడ మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నుకున్న నూతన కార్యవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారోత్సవం చేపించడం జరిగింది కొత్తగా ఎన్నికైన వారు కోహెడ మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కాపర్తి శ్రీనివాస్ గౌరవాధ్యక్షుడు నీల రవీందర్ గారు గౌరవ సలహాదారుడు కొండూరు లక్ష్మీనారాయణ (సహాయ కార్యదర్శి )..ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఉత్తునూరి తిరుపతి ..కోశాధికారి యాంసాని చంద్రశేఖర్ పి ఆర్వో గా నీల వెంకటేశం కార్యవర్గ సభ్యులుగా కాచం సతీష్ నల్ల మహేందర్ గార్లను ప్రమాణ స్వీకారోత్సవం చేయించడం జరిగింది వీరందరూ కోహెడ మండల ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి పాటుపడుతూ సంఘానికి ఎప్పుడు మేము సేవలు అందిస్తూ సంఘ అభివృద్ధికి తోడ్పడుతామని ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర జిల్లా నాయకులు కోహెడ మండల ఆర్యవైశ్య సంఘ సభ్యుల కు జిల్లా ఆర్యవైశ్య మహాసభలో పదవులు కేటాయించడం జరిగింది వారిలో గుజ్జ శ్రీనివాస్ , నీల అంజు , గుండా మల్లేశం బొడ్ల శ్రీధర్ గుండా శ్రీనివాస్ కాపర్తి వెంకటేశం వీరందరికీ జిల్లా ఆర్యవైశ్య మహాసభలో పదవులు కేటాయించడం జరిగింది. అలాగే జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సముద్రాల హరినాథ్ గుప్తా తన వంతు సహాయంగా ఒక పేదింటి ఆర్యవైశ్య మహిళకు కుట్టు మిషన్ బహుకరణ చేయడం జరిగింది.. అలాగే జిల్లా రాష్ట్ర నాయకులు కోహెడ మండల ఆర్యవైశ్య సంఘం సమావేశానికి విచ్చేసి కోహెడ మండల ఆర్యవైశ్య సంఘము తోడ్పాటుకు మేము ఎల్లవేళలా సహకరిస్తామని ప్రతి ఒక్క ఆర్యవైశ్య సభ్యునికి సేవలు అందిస్తామని సంఘం అభివృద్ధికి ఎప్పుడూ తోడ్పాటు అందిస్తామని చెప్పడం జరిగింది.

## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి 1,50,000/ వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన ముక్కా వరలక్ష్మి



చిట్వేల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31 బాధితులకు అండగా ఉంటామని ఎవరు ఆధర్య పడద్దని ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న చిట్వేలు మండలం , తిమ్మాయపాలెం గ్రామ వాస్తవ్యులు మోడెం చిరంజీవికి తన సొంత నిధుల నుంచి 1,50,000/- రూపాయలు సహాయాన్ని సోమవారం బాధితుని ఇంటికి వెళ్లి అందజేసిన లికడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ శ్రీ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్క వరలక్ష్మి , మరియు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ముక్క వరలక్ష్మి మాట్లాడుతూవ్యాధి నుంచి త్వరగా కోలుకోవాలని మానసిక ధైర్యం కలిగి ఉండాలని అండగా ఉంటామని , ప్రభుత్వం నుంచి కూడా సహాయం అందించేలా ప్రయత్నం చేస్తామని బాధితునికి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రాజు కుంట సర్పంచ్ టిడిపి యువ నాయకుడు గుత్తి నరసింహ వేణుగోపాల్ రెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముత్తూరి శివరామకృష్ణను పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రామాపురం, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31:-

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మంగళవారం రామాపురం మండలం, గువ్వలచెరువు గ్రామంలో నివాసముంటున్న ముత్తూరి శివరామకృష్ణ కిడ్నీ సమస్యతో బాధపడడంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..

..ముత్తూరు శివరామకృష్ణ మెరుగైన వైద్యం తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



జనసముద్రంన్యూస్, మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట మండలం, డిసెంబర్31:

జనసముద్రం నూతన సంవత్సరం క్యాలెండర్ ను చిన్నశంకరంపేట తహసిల్దార్ మన్నన్, ఎస్సై నారాయణ గౌడ్ లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజలకు నూతనసంవత్సరం సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం వేడుకలను ఇతరులకు ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచివైపు యువత అడుగులు వేస్తూ ముందుకు సాగాలని వారు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందిస్తున్న అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ – పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణలోకరీంనగర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రఫీ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

గ్రామీణ ప్రాంతంలో ఎంతో పట్టుదలతో కార్పొరేట్ నకు ఏ మాత్రం తగ్గకుండా పిల్లలకి నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాల అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ కరీంనగర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రఫీ కొనియాడారు. మండలంలోని, ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని, అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కరీంనగర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రఫీ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలక్రమశిక్షణతో చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని సూచించారు.



పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కరీంనగర్ లేబర్ ఆఫీసర్ రఫీని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి, ఆది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో మీనాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్ నగరంలో గల మీనాక్షి సూపర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంభోజి శేఖర్ లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ మానవ జీవితంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు మన దినచర్య క్యాలెండర్ ప్రకారము కొనసాగుతుందని తెలిపారు ఈ సందర్భంగా మీనాక్షి ఆస్పత్రి యాజమాన్యానికి వైద్యులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ సదానందం ఎడ్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ జిల్లా జవాన్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ,జవాన్లు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31

మహబూబాబాద్ జిల్లా ఆర్మీ సైనికులు కొట్ట నగేష్, కోడుమూరి మహేష్,బోడ మల్సూర్,ఎన్బిజి తిలక్, సంద భాస్కర్,బద్దుల సుధాకర్ జగన్ నాయక్,దీకొండ క్రాంతి,విజయ్ కుమార్,నరేష్ మరియు సీనియర్లు,మాజీ సైనికులు అందరూ కలిసి నూతన సంవత్సరం సందర్భంగా 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ( ఎక్స్ ఆర్మీ ),అజారుద్దీన్( ఎక్స్ ఆర్మీ ) చేతులు మీదుగా ప్రారంభం చేయించడం జరిగింది. దేశ సేవలో ఉన్న సైనికులకు ఎస్పీ అభినందనలు తెలిపారు.ఇలాంటి మంచి పనులు చేసి దేశ రక్షణ లో కూడా నీతి నిజాయితీగా సేవలు కొనసాగించాలి.అని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైనికులు మరియు మాజీ సైనికులు సీనియర్లకు ప్రశంసల తెలిపారు.



## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



జనసముద్రం డిసెంబర్ 31:డిండి :

బిఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజునేని వెంకటేశ్వరరావు ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర జ్ఞాపకాలను నెమరు వేస్తూ,ఈ నూతన సంవత్సరంలో కొత్త ఆశలు,కొత్త ఆశయాలు,కొత్త అవకాశాలతో,కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతూ సరికొత్త ఆనందాలతో అందరిజీవితం నిండిపోవాలని ఆకాంక్షించారు.

నూతన సంవత్సరం అందరి జీవితాలలో కొత్త మార్పును తీసుకురావాలని,కొత్త శక్తిని నింపాలని,కొత్త సంవత్సరం అందరి జీవితాలలో కొత్త సంతోషాన్ని తీసుకురావాలని ఆయన భగవంతుని వేడుకుంటున్నట్లుతెలిపారు.

రాష్ట్రప్రజలు,రైతులుపాడిపంటలతో,అష్టైశ్వర్యాలతో పాటు సుఖసంతోషాల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీ,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.

## కొల్చారం మండల ప్రజలకు నూతన శుభాకాంక్షలు – బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్



మెదక్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31( జనసముద్రం న్యూస్):-

కొల్చారం మండల ప్రజలకు గత 2024 సంవత్సరం ముగించుకుని 2025లోకి అడుగుపెడుతున్న సందర్భంగా కొల్చారం మండలం ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలుపుతున్నానని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన క్షణాన్ని.. స్మరిస్తూ... రాబోయే క్షణాన్ని ఊహిస్తూ... సంవత్సర కాలమంతా మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు వేస్తున్న వరి పంటలలో, పంటలు బాగా పండించి రైతుల్లో ఆనందం వెదజల్లేలా 2025 సంవత్సరం కాలమంతా ప్రజలకు ఎటువంటి అటంకాలు జరగకుండా, తమ తమ కుటుంబాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుని మనసారా కోరుకుంటూ, కొల్చారం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నానని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram